
మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 128 | కర్నూలు | బుధవారం జూన్ 04, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా

## దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ

## ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు



అమరావతి,జూన్3 : నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు.ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు- ఇస్తోందని.. ఇందులో రూ. 2000 కోట్లు- రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్యా లభిస్తుం దని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ- ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు.

# తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

## అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకున్న ప్రభుత్వం





అమరావతి,జూన్3( ): తుని ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలతో జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. కేసుపై ఆర్పీజీ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ- కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఎవరు బాధ్యులు అనేదానిపై పరిశీలన చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. తుని కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

# నైజీరియాలో జలవిలయం..

## 700 మంది మృతి..!



ఆఫ్రికా దేశం నైజీరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి మూసా కాంబోకు విలేకరులకు తెలిపారు. నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

# ఐదేళ్ల మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి

## వెన్నుపోటు దినమంటూ కొత్తనాటకాలు వద్దు

## మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి,జూన్3 : వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు- ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ వెన్నుపోటు- దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం అమరావతిలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని.. అందుకే అలవాటు- ప్రకారం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు- పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకు పడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటుంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

# ట్రంప్ ఫోన్‌తో మోదీ సరెండర్.. కాల్పుల విరమణపై రాహుల్ కీలక వ్యాఖ్యలు

భోపాల్: ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ (ఖీజీష్ట్రబీశ్రీ ఉజీనిటష్ట్రతి) కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాన నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే అన్నారు. 'ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి నరేందర్...సరెండర్ అన్నారు. ఇక్కడ నరేంద్ర మోదీ 'యస్ సర్' అనేశారు' అని రాహుల్ తెలిపారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అది చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు.

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

## కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి

## నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

## చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది

## రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది

## రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి

## తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు



గుంటూరు,జూన్ 3 కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది.



ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు.

# సంపాదకీయం

## సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే రాజకీయాలు

ఆపరేషన్ సిందూర్ భారతదేశం, అత్యాధునిక సైనిక సామర్థ్యాలను ఉపయోగించి, జైష్?ఎ?మహ్మద్ మరియు లష్కర్?ఎ?తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు మరణించడం భారతదేశాన్ని కలిచివేసింది. ఈ దాడికి ప్రతీకారంగా, మే 7న భారత వైమానిక దళం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు చేపట్టింది. ఈ ఆపరేషన్ భారత సైనిక శక్తి మరియు వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించినప్పటికీ, భారత ఫైటర్ జెట్స్ కూలిపోవడం రాజకీయ చర్చకు దారితీసింది. అయితే తాజాగా త్రివిధ దళాల అధిపతి దానిని ధృవీకరించాడు. ఆపరేషన్ సిందూర్ భారతదేశం, అత్యాధునిక సైనిక సామర్థ్యాలను ఉపయోగించి, జైష్?ఎ?మహ్మద్ మరియు లష్కర్?ఎ?తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. భారత వైమానిక దళం రాఫెల్, సుఖోయ్ ాబీ30 ఓఐఎ, మిరాజ్ 2000, మిగ్?29 విమానాలను, అలాగే బ్రహ్మోస్, స్కాల్ప్, రాంపేజ్ వంటి స్టాండ్?ఆఫ్ క్షిపణులను ఉపయోగించింది. ఈ దాడులు లైన్ ఆఫ్ కంట్రోల్ దాటకుండా, భారత గగనతలం నుండే నిర్వహించబడ్డాయి, ఇది భారతదేశం దీర్ఘ?శ్రేణి కచ్చితమైన దాడి సామర్థ్యాన్ని చాటింది. ఈ ఆపరేషన్‌లో 100కు పైగా ఉగ్రవాదులు నిర్మూలించబడ్డారని, పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన పలు స్థావరాలు ధ్వంసం చేయబడ్డాయని భారత అధికారులు పేర్కొన్నారు. ఆపరేషన్ సమయంలో భారత విమానాల క్షతాలు ఒక ప్రధాన వివాదాంశంగా మారాయి. పాకిస్తాన్ అధికారులు భారతదేశానికి చెందిన మూడు రాఫెల్, ఒక మిగ్?29, ఒక సుఖోయ్ ాబీ-30, ఒక డ్రోన్‌ను కూల్చినట్లు వాదించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఆరు విమానాలు కూల్చినట్లు కూడా పేర్కొన్నారు, అయితే ఈ వాదనలకు ఆధారాలు అందించలేదు. భారత వైపు నుండి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ బ్లూమ్‌బెర్గ్ టీవీ ఇంటర్వ్యూలో కొన్ని విమాన క్షతాలను ఒప్పుకున్నారు, కానీ పాకిస్తాన్ వాదించిన ఆరు విమానాల సంఖ్యను ఖండించారు. "యుద్ధంలో నష్టాలు సహజం, కానీ మనం ఎన్ని కోల్పోయామనేది కాదు, ఎందుకు కోల్పోయామనేది ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం, భారతదేశం కనీసం మూడు విమానాలు (సంభావ్యంగా ఒక రాఫెల్, ఒక మిరాజ్ 2000తో సహా) కోల్పోయినట్లు సూచించాయి. అయితే ఈ క్షతాలు భారత గగనతలంలోనే జరిగాయని, పాకిస్తాన్ గగనతలంలో కాదని తెలిపాయి. ఈ విమానాలు పాకిస్తాన్ యొక్క చైనా?నిర్మిత ఏ-10అ విమానాలు మరియు ఖఒ?15 క్షిపణుల ద్వారా కూల్చబడి ఉండవచ్చని, లేదా భారతదేశం యొక్క సొంత రక్షణ వ్యవస్థల ద్వారా తప్పుగా లక్ష్యంగా చేయబడి ఉండవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. భారత విపక్ష పార్టీ కాంగ్రెస్ ఈ విమాన నష్టంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది, ముఖ్యంగా రాఫెల్ విమానాల క్షతాలపై స్పష్టత కోరింది. కాంగ్రెస్ నాయకులు ఈ ఆపరేషన్‌ను భారత వైమానిక దళం యొక్క లోపాలను బహిర్గతం చేసినట్లు విమర్శించారు, అలాగే ప్రభుత్వం సమాచారాన్ని దాచిపెడుతోందని ఆరోపించారు. అయితే, భారత ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ క్షతాలపై వివరాలను వెల్లడించకుండా, ఆపరేషన్ యొక్క విజయాలపై దృష్టి సారించారు. ఎయిర్ మార్షల్ ఏకే. భారతి "నష్టాలు యుద్ధంలో భాగమే" అని పేర్కొన్నారు, కానీ ఖచ్చితమైన సంఖ్యలను ధ్రువీకరించలేదు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ వైమానిక దళానికి గణనీయమైన నష్టం కలిగించింది. భారత దాడులు నూర్ ఖాన్, రఫీకీ, మురీద్, సర్గోధా, జాకోబాబాద్, భోలారీ వంటి పాకిస్తాన్ వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి, ఇందులో 20% పాకిస్తాన్ వైమానిక ఆస్తులు ధ్వంసం చేయబడ్డాయని నివేదికలు తెలిపాయి. పాకిస్తాన్ యొక్క ఒక ఈ?16, ఏఈ?17, సాబ్ 2000 ంచింఅ విమానాలు కూడా నాశనం చేయబడ్డాయని, ఇవి పాకిస్తాన్ రక్షణ సామర్థ్యానికి కీలకమైనవని తెలిసింది. ఈ నష్టాలు పాకిస్తాన్ వైమానిక దళాన్ని ఐదు సంవత్సరాల పాటు వెనక్కి నెట్టాయని, రాడార్ వ్యవస్థలు మరియు కమాండ్ సెంటర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని విశ్లేషకులు అంచనా వేశారు. ఆపరేషన్ సిందూర్ భారత వైమానిక దళం యొక్క బలాన్ని చాటినప్పటికీ, కొన్ని సవాళ్లను కూడా బహిర్గతం చేసింది. పాకిస్తాన్ యొక్క చైనా?నిర్మిత ఏ?10అ విమానాలు, ఖఒ?15 క్షిపణులు భారత విమానాలను లక్ష్యంగా చేసుకున్నాయని, ఇది భారత గగనతల రక్షణ వ్యవస్థలలో లోపాలను సూచిస్తుంది. అదనంగా, భారతదేశం రూల్స్ ఆఫ్ ఎంగేజ్‌మెంట్ (ఖీనీఇ) కారణంగా భారత పైలట్లు మొదట దాడి చేయకపోవడం వల్ల పాకిస్తాన్ విమానాలు లాభం పొంది ఉండవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భవిష్యత్ కోసం గగనతల రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, సమన్వయ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను పెంచడం అవసరమని సూచిస్తుంది. ఆపరేషన్ సిందూర్ భారతదేశం యొక్క సైని క సామర్థ్యాన్ని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దృఢమైన స్పందనను ప్రదర్శించింది. ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడం, పాకిస్తాన్ వైమానిక సాధించింది. అయితే, భారత ఫైటర్ జెట్స్ నష్టంపై ఉన్న అస్పష్టత, రాజకీయ చర్చ భారత వైమానిక దళం యొక్క సిద్ధత, సమన్వయంపై ప్రశ్నలను లేవనెత్తింది. భవిష్యత్ సైనిక చర్యలకు ఒక ముఖ్యమైన పాఠంగా నిలుస్తుంది, భారతదేశం యొక్క రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తుంది.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవు**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, జూన్ 03 (శ్రీచక్ర): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్యం అందించే పథకమని, రోగుల నుండి డబ్బు తీసుకోవడం సముచితం కాదని హితవు పలికారు. ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నట్లు ఐ వి ఆర్ ఎస ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణలో తేలింద న్నారు.. నగరంలోని సంజీవిని హాస్పిటల్, సుఖీభవ హాస్పిటల్, కర్నూలు హార్ట్ అండ్ బ్రెయిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. ఈ హాస్పిటల్ లపై ఫిర్యాదులు నిజమా, కాదా అని ఎంక్వయిరీ చేయాలని, నిజమైతే వీటిని డీఎంపానెల్ మెంట్ చేయాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచిం చారు.. ఆయా ఆస్పత్రుల్లో రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారా అని రోగుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలని కలెక్టర్ యాజమా న్యాలకు సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద మందులను బయట తీసుకోవాలని రాయకూడదని, ఉచితంగా ఆస్పత్రులే ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులను ఫాలోఅప్ చేయాలని, అలాగే ఫాలో అప్ మెడిసిన్స్ కూడా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదులకు సంబంధించి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ నెలలో ఒకసారి సమావేశం నిర్వహించుకొని ఫిర్యాదులపై వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.ఎంవిఎ న్ఎస్వి.భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ఇన్చార్జి జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఇంఛార్జి డిసిహెచ్ఎస్ డా.రామకృష్ణ, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## జిల్లాలో తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, జూన్ 03 (శ్రీచక్ర): జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్ల ను అడిగి తెలుసుకున్నారు.. డివిజన్ లో ఎన్ని హ్యాబిటేషన్ లు ఉన్నాయి? సమస్యాత్మకంగా ఎన్ని హ్యాబిటేషన్ లు ఉన్నాయి? ఎన్ని హ్యాబిటేషన్ లలో నీటి సంబంధిత పథకాలు సక్రమంగా పని చేస్తున్నాయి? ఎన్ని హ్యాబిటేషన్ లలో నీటి సంబంధిత పథకాలు సరిగా పని కావడం లేదనే విషయాలను వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ ఆర్డీఓ లను ఆదేశించారు..మండలాల వారీగా ఎంపిడిఓ లు కూడా సంబంధిత అధికారులతో సమీక్ష లు నిర్వహించుకుని తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ డివిజన్ కి సంబంధించి ఆస్పరి మండలం జోహరాపురం గ్రామంలో ప్రజలు మురుగు నీరు ఉపయోగిస్తున్నారనే ప్రతికూల వార్త వచ్చి చాలా రోజులు అయిందని, ఆ గ్రామాన్ని సందర్శించి వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిపిఓ లను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ డివిజన్ లో ఈ విధంగా హ్యాబిటేషన్లు ఉన్నాయి, సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ లు ఎక్కడెక్కడ ఉన్నాయి, అవి ఎక్కడ పని చేస్తున్నాయి, ఎక్కడ పని చేయడం లేదు , ఎస్ ఎస్ ట్యాంక్ ల ద్వారా ఎంతవరకు నీరు వచ్చే అవకాశం ఉంది, హ్యాండ్ పంప్ లు ఎన్ని పని చేస్తున్నాయనే వివరాలను కలెక్టర్ కు వివరించారు.. ఇదే విధంగానే సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకుని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.. సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ కి సంబంధించిన రిపైర్ లు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాల పై ఎంపిడిఓ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ లతో కలెక్టర్ సమీక్షిస్తూ సమస్యలు పరిష్కరించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగేశ్వరరావు, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అన్ని మండలాలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జల జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటింటికి త్రాగునీటి సరఫరా,








ఎమ్మిగనూరు, జూన్, 3( శ్రీ చక్ర ):-ఎమ్మిగనూరు పట్టణం లోని జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటింటికీ తాగు నీటి సౌకర్యాన్ని అందిస్తామని గత ఐదేళ్ల వైసిపి పాలకులు ఉదర గొట్టారని కానీ అవేవీ ఆచరణలో ఏ మాత్రం అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. అక్కడక్కడ నామ మాత్రంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని గోనెగొండ్ల మండల కేంద్రం లో రెండు కోట్ల 50 లక్షల తో మూడు రక్షిత మంచి నీటి ట్యాంకులను వివిధ మండలాల్లో వివిధ గ్రామాల్లో 19కోట్ల తో పనులు చేపట్టారు. కొత్త పైపులైన్లు, ట్యాంకుల నిర్మాణం, ఇంటింటా కుళాయిల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగానే గోనెగొండ్ల, చిన్న మర్రివీడు గ్రామాలలో రెండు రక్షిత మంచి నీటి ట్యాంక్ లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పనులను మొదలు పెట్టక పోవడం తో నిధులు వెనక్కి పోయాయని తెలిపారు. గ్రామాలలో శాశ్వత తాగునీటి ఎటువంటి ఇబ్బందులు రాకుండా కాలనీల్లో ఇంటింటా త్రాగునీటి సౌకర్యాన్ని అందిస్తామని తెలిపారు.

## కోటలో ఘనంగా గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు...,




కోట షాదీమంజిల్ లో భారీ కేక్ కటింగ్, 400 మందికి అన్నదానం ఏర్పాటు...,టీడీపీ నాయకులు జలీల్ అహ్మద్,నెల్లూరు మోహన్ రెడ్డి, కోకర్ల మధుయాదవ్ ల ఆధ్వర్యంలో...,కోట జూన్ 3 (శ్రీ చక్ర) : కోట మండలంలోని షాదీమంజిల్ లో మంగళవారం కోట మండలానికి చెందిన టీడీపీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి,కోకోర్ల మధుయాదవ్ ల ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు ఎమ్మెల్యే డా.పాశం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 400 మందికి భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్లకూరు దశరధరామిరెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి, షేక్.జలీల్ అహ్మద్,వాకా విజయ్ భాస్కర్ రెడ్డిలు పాశం జన్మదిన కేక్ ను కట్ చేసి అందరకి పంచి పెట్టారు. 'సునీల్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి, హ్యాపీ బర్డే టూ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ గుర్తుంచుకునేలా గూడూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అభివృద్ధి చేసి గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా, జనం మెచ్చిన నాయకుడిగా ముద్రపడ్డారని అన్నారు. గూడూరు నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన సునీల్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గ ప్రజల దీవెనలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని, వారి దీవెనలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో టీడీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరధరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి,పలగాటి జితేంద్ర రెడ్డి,యరటపల్లి వసంత కుమార్ రెడ్డి,యరటపల్లి శ్యామసుందర్ రెడ్డి,కోట బిట్-3,1 ఎంపీటీసీలు షేక్.షంషుద్దీన్, దారా సురేష్, మర్రి పోలయ్య, కోకొర్ల మధు యాదవ్,తిరుమలశెట్టి కోటేశ్వరరావు, షేక్ బాబు,షేక్ నౌషాద్,షేక్ నాయుబ్ రసూల్,మర్రి అనిల్,తల్లం.శ్రీనివాసులు, నందం.మోహన్,గూడూరు.కిరణ్, మహిళా నాయకులు సుహాసిని, సిద్దపరెడ్డి పోలమ్మ,నీలు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



కోట జూన్ 3 (శ్రీ చక్ర) : కోట మండల కేంద్రంలోని శ్యామసుందరపురంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు,అరసినరేష్ శర్మలు శ్రీ వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. పూజాకర్తలుగా వడ్లగుంట శ్రీనివాసులు,సుజిత,గోష్టు కోటేశ్వరరావు,లలిత దంపతులు వ్యవహరించారు. విద్వాన్ వరద వేంకట సుబ్రహ్మణ్య వినోద్ బృందం చే భక్తి గీతాలాపనలు,లేబూరు సాయి బృందంచే నాదస్వర కచేరి భక్తులను అలరించాయి. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంగళత్తూరు శరవణ,రాధ దంపతులు,కొడవలూరు మురళీధర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టె ప్రయత్నం జగన్ చేస్తున్నాడు

కదిరి,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి నేను కుక్కను పెట్టిన గెలుస్తారు అనే ఆలోచనే ఈ రోజు జగన్మోహన్ రెడ్డి ని 11రెడ్డిని చేసింది అమ్మ ఒడి వేస్తే ప్రజలు తరుమూతరు అనే భయంతో వెన్నుపోటు దినం పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మండిపడ్డారు. గతంలో మీ వైసీపీ పార్టీ తరపున పోటీ చేసిన హిందూపురం ఏం పి అభ్యర్థి, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఎక్కడ జగన్మోహన్ రెడ్డి నువ్వు కులాన్ని మతాన్ని అడ్డు పెట్టుకొని డబ్బు పంచితే చాలు అనే ధోరణిలో రాజకీయాలు చేశావు కాబట్టి 11 రెడ్డి అయ్యావు అని జగన్మోహన్ రెడ్డి పై మండి పడ్డ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్...అధికారం లో ఉన్నప్పుడు సిద్ధ సభలు పెట్టి డబ్బు,మద్యం, బిరియనిలు పెట్టి ప్రజలను తొలి గ్రీన్ మ్యాట్ వేసి గ్రాఫిక్స్ ద్వారా ప్రజలను మోసం చేసి మీ వైసీపీ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులను కూడా డబ్బు ఉన్న వాళ్ళని ఎక్కడి నుండినో ఇంపోర్టు చేశావని ఎద్దేవా చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్...

శ్రీచక్ర
బుధవారం జూన్ 04 2025

## తైక్వాండో క్రీడాకారులకు బ్యాగులు పంపిణీ



కర్నూలు స్పోర్ట్స్, జూన్ 3 (శ్రీచక్ర) : అతిగా స్మార్ట్ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాల నుంచి పిల్లలను దూరం చేయాలంటే క్రీడలు మంచి మార్గమని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో జరుగుతున్న తైక్వాండో శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆయన బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు స్మార్ట్ఫోన్ల ను అతిగా వినియోగిస్తున్నారని, దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు అధికం అవుతున్నాయన్నారు. వాటి నుండి విముక్తికై పిల్లలను చిన్నతనం నుంచి క్రీడల్లో పాల్గొనేలా చేయాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ వినియోగం వల్ల చిన్న పిల్లల్లో దురాలవాట్లు ప్రభలే అవకాశం ఉందన్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల భారిన పడి సామాజిక సంబంధాలు కూడా కోల్పోతారని చెప్పారు. ఇలాంటి అలవాట్ల నుంచి పిల్లలను దూరం చేయాలంటే క్రీడల్లో ప్రోత్సహించాలని, దీనివల్ల దేహదారుఢ్యం, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ముఖ్యంగా కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో ప్రోత్సహించడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్న నేపథ్యంలో క్రీడాకారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని శంకర్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీ లో రాష్ట్రం లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం:జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు, జూన్ 03 (శ్రీచక్ర): రేషన్ సరుకుల పంపిణీ లో రాష్ట్రం లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. జూన్ రెండవ తేదీ నాటికి ఎఫ్ పి షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఎండియూ రేషన్ వాహనాల ద్వారా ఏప్రిల్ నెలలో రెండవ తేదీ నాటికి 1,10,574 మందికి, మే నెలలో రెండవతేదీ నాటికి1,29,218 కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయగా, ఈ నెలలో రేషన్ షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈ నెలలో రెట్టింపు కార్డుదారులకు ఎఫ్ పిషాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు,జూన్03(శ్రీచక్ర): నగరం లో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై, గోడలపై, పోస్టర్లు, బ్యానర్లు అతికించినా, రాతలు రాసినా సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మరోసారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, ప్రైవేటు సంస్థల, సినిమా పోస్టర్లు అతికించడం, రాతలు రాయడం కారణంగా లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పాడు అవుతుందని, కావున రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు పాడు చేస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్‌సి.ఆర్.నెం: 78 ప్రకారం భారీ జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## దీక్షిత కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు

### రూ. 2 లక్షలు ఆర్థిక సాయం అందజేత

నంద్యాల, జూన్ 3(శ్రీచక్ర): చాగలమర్రి మండలం తోడెండ్లపల్లె గ్రామానికి చెందిన దీక్షిత అనే 4 సంవత్సరాల వయసు గల పాపను, మైలవరం మండలం మొరగుడి గ్రామానికి చెందిన రహమతుల్లా అనే కిరాతకుడు మానసికంగా, లైంగికంగా చిత్రహింసలు పెట్టి చంపేసి ముళ్ళపొదల్లో పడి వేయడం చాలా బాధాకరం. చనిపోయిన దిక్షిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు శ్కల్పలత రెడ్డి సమక్షంలో 2 లక్షల రూపాయలు చెక్కును అందజేసిన ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాష, నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి, చాగలమర్రి ఎంపిపి వీరభద్రుడు, షేక్ బాబూలాల్ మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు

### వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు
### కార్డుదారులకు సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలి
### రేషన్ సరుకుల పంపిణీలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



శ్రీకర్నూలు (శ్రీచక్ర) , జూన్ 03: రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..మంగళవారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఎఫ్ పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు అని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు అని గ్రామాల్లో ప్రచారం చేయించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆ దేశించారు..సెక్రటేరియట్ సిబ్బందితో చెప్పించాలని, అలాగే గ్రామాల్లో టాం టాం వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటలకు ఎఫ్ పి షాపులను తప్పనిసరిగా ఓపెన్ చేయించాలని, తద్వారా పనులకు వెళ్ళే వారు ఉదయమే వచ్చి సరుకులు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు..కార్డుదారులకు రేషన్ సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. సరుకుల పంపిణీలో కర్నూలు డివిజన్ వెనుకబడి ఉందని, పురోగతి చూపించాలని కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు అలాగే మండలాల వారీగా ఓర్వకల్, మద్దికెర, ఆదోని, కర్నూలు అర్బన్, సి బెళగల్, కృష్ణగిరి మండలాలు సరుకుల పంపిణీలో వెనుకబడి ఉన్నాయని, వేగవంతంగా పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. మద్దికెర మండలంలో సరుకుల పంపిణీ లో పూర్తిగా వెనుకబడి ఉండడంపై సివిస్ డిటి కి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.తహసీల్దార్లు రేషన్ షాపులు తిరిగి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ఆదేశించారు..సచివాలయ సిబ్బంది ఒకరిని సచివాలయానికి ఒక నోడల్ ఆఫీసర్ గా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి 5 రోజులు తహసీల్దార్లు ప్రతి రోజు ఎఫ్ పి డీలర్లతో సమీక్ష చేయాలని సూచించారు..రేషన్ సరుకుల పంపిణీలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఫిర్యాదులు వస్తే డీలర్ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి సరుకుల పంపిణీ పూర్తిచేయాలన్నారు.. ఆ మేరకు తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని జేసి ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, డీఎస్ఓ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా











కర్నూలు, జూన్ 03 (శ్రీచక్ర): యోగా తో వేసి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21 వ తేది నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో కర్నూలు జిల్లా లో 10 లక్షల మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. యోగాంధ్ర లో భాగంగా ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు..ప్రస్తుతం గ్రామ స్థాయిలో పోటీ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.. ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలలో యోగా నిర్వహించాలనే థీమ్ లో భాగంగా ఈరోజు ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. జూన్ 12 వ తేదీన కొండారెడ్డి బురుజు వద్ద, జూన్ 18 వ తేదీన మంత్రాలయం లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. అదే విధంగా 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో జూన్ 17వ తేదీన కర్నూలు లో యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం చాలా బాగుంటుందన్నారు.. ప్రతి ఒకరు యోగా చేసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా లో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 వ తేదీన వైజాగ్ లో నిర్వహించనున్న యోగా దినోత్సవం కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొంటున్నారన్నారు.. ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. యోగా గురించి దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలి, అందర్నీ యోగాలో భాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, యోగా గురువులు ముని స్వామి, విజయ్ కుమార్ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్ ప్రకారం దాదాపు గంట సేపు యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు పొదుపు ఐక్య సంఘం అధినేత విజయ భారతి, ఓర్వకల్లుఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సాగర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసాద్, యోగాభ్యాసకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## మహనీయుల ఆశ్రయం జీవితానికి చరితార్థం చేకూరుస్తుంది

### ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు
### తితిదే డాక్టర్ మల్లు వేంకట రెడ్డి



దేవనకొండ, జూన్ 3(శ్రీచక్ర): మహనీయుల ఆశ్రయం ఉత్తమ మార్గాన నడుచుటకు, ఉన్నత లక్ష్యానికి చేరుకోవడానికి తోడ్పడి జీవితానికి చరితార్థం చేకూరుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామంలోని శ్రీ కొండ మాధవ స్వామి దేవస్థానం నందు మంగళవారం ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని ఐకమత్యంగా ఉంచి ధర్మ మార్గాన నడిపించేది ధార్మిక కార్యక్రమాలేనని ఇటువంటి కార్యక్రమాలు జనులందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. తదనంతరం ధార్మిక ప్రవచకులు బత్తల సుంకయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను తన్మయపరిచినది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ. ఎన్. శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, బోయ చెన్నప్ప, సగర సంగం అధ్యక్షులు గడ్డం నాగరాజు, భజన మండలి అధ్యక్షులు కె. మురళి, మాల రాజు, మొండి పెద్ద మాదన్న, మూకి నాగేంద్ర, పూజారి మాదన్న, మాల పెద్దయ్య, మూలింటి మాదన్న, గుర్రాల లక్ష్మన్న, పాల్గొన్నారు. వడ్డె తిమ్మప్ప,దుమ్ము హనుమంతు,శ్రీ శివయోగి సిద్ధరంగ లింగేశ్వర శివాచార్య స్వామి శిష్య బృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ మఠంలో అన్నదానానికి రూ. 2 లక్షల విరాళం



మంత్రాలయం, జూన్ 3,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సంపూర్ణ అన్నదానానికి రూ. 2 లక్షల విరాళాలను కర్నాటక రాష్ట్రం, బెంగళూరుకు చెందిన రవి రంగా అనే భక్తుడు విరాళం అందజేసినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. భక్తునకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆశీర్వదించారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఆర్డీవో దేవరకొండ అఖిల





రామచంద్రపురం, జూన్ 3(శ్రీచక్ర)ప్రజల జీవనశైలిలో భాగంగా నిత్యం యోగా సనాలు ఆచరిస్తూ ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆకాంక్షకు అను గుణంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల ప్రజలను కోరారు మంగళ వారం స్థానిక మండల పరిధిలోని ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆల యం నందు ఈనెల తొమ్మిదో తేదీన నిర్వహించనున్న యోగాసనాల గ్రాండ్ ఈవెంట్ నిర్వహణ కొరకు ముందస్తు ఏర్పాట్లను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ యోగ విశిష్టత ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడం జరుగు తుందన్నారు. సహజ యోగ సాధన ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. మనసు శరీర సంబంధాన్ని మెరుగ్గా అనుసంధానించే జీవన శ్రేయస్సుకు సరళ యోగా ఉపయోగపడుతుంద న్నారు. ప్రతి రోజూ యోగ సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ఆరో గ్యం లభిస్తుందని అన్ని వర్గాల ప్రజలు వీటిని ఆచరించి ఆనందంగా జీవించేలా ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్స వాలు నిర్వహిస్తోందని ఆమె స్పష్టం చేశారు. సుసంపన్న ఆరోగ్య ఆనం దమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరిట జూన్ 21 వరకు యో గాంధ్ర పేరుతో వివిధ శాఖల అధికారులు, యోగా శిక్షకులు ఔత్సా హికులు, ముందడుగు వేశారన్నారు. నెల రోజుల యోగాంధ్ర కార్యాచ రణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే మనం చేసే ప్రతి పని ద్వారా మెరు గైన ఫలితాలు వస్తా యన్నారు. యోగాతో జీవనశైలిని మార్చుకొని. ఆనందమయ జీవితాన్ని పొందాలన్నారు.భారతీయ వారసత్వ సంపద యోగాను విశ్వవ్యాపితం చేసేలా ప్రభు త్వం చర్యలు చేపట్టిందని దీనిలో భాగంగా11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కుని విశాఖలో జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ పాల్గొంటున్నా రన్నారు. యోగా నిపు ణులు రూపొందించిన 45 నిమిషాల నిడివి తో ఉన్న కామన్ యోగ ప్రోటోకాల్ ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పిస్తు న్నట్లు తెలిపారు. సమిష్టి భాగస్వామ్యంతో యో గాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారుఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ,దేవాలయ కార్యనిర్వహణాధికారిణి అల్లు దుర్గ భవాని, సూపర్డెంట్ వెంకన్న బాబు, మట్టా మణికంఠ,మండల స్థాయి అధికారులు దేవాలయ ధర్మాదాయ శాఖ సిబ్బందిపాల్గొన్నారు.

## విద్యార్థులతో యోగాసనాల కాంపిటీషన్



రామచంద్రపురం, జూన్ 3 (శ్రీచక్ర)రామచంద్రపురం రూరల్ మండలంలో విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం యోగ ఆంధ్ర 2025 భాగంగా 21 సచివాలయాలకు సంబంధించి యోగాసనములు కాంపిటేషన్ మండల పరిషత్ కార్యాలయంలో సోలో యోగ, మెడిటేషన్, సూర్య నమస్కారాలు, ప్రాణాయామ, ఆసనాల, రంగోలి పై మండల స్థాయిలో పోటీలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,కే.పద్మ జ్యోతి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.ఈసందర్భంగా విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ, ఎన్. సెలెట్ రాజు, కార్యాలయ పరిపాలనాధికారి సిహెచ్ విఆర్ఏ సుబ్రహ్మణ్యనీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యోగాను రోజువారీ దిన చర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రావు: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యత తెలుసుకొని అనుసరించాలి: .. శాసనసభ్యులు పితాని సత్యనారాయణ**

భీమవరం/పెనుగొండ: జూన్ 03,( శ్రీ చక్ర)యోగాను రోజువారీ దినచర్యలో భాగంగా చేసుకోవడంద్వారా అనారోగ్య సమస్యలు రావని, ఒక్కొక్క ఆసనం ఒక్కొక్క మాత్ర లాగా పనిచేస్తుందని జిల్లా కలెక్ట తెలిపారు. మంగళవారం ఉదయం పెనుగొండ మండల కేంద్రంలోని చారిత్రాత్మకమైన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ఆవరణ నందు యోగాంధ్ర-2025లో భాగంగా సుమారు రెండు వేల మందితో నిర్వహించిన యోగా అభ్యాసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ క్రీడాకారిణి మరియు యోగ మాస్టర్ ట్రైనర్ బి.శిరీష, ఆయుష్ శాఖ యోగా గురువులు బడుగు చంద్రశేఖర్, పడాల రామచంద్రారెడ్డి యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా వింటూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ఆసనాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. యోగపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన వశిష్ట గోదావరి వలందలరేవు ఒడ్డు న మే 27న యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. నేడు జూన్ మూడున పెనుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు వేల మంది వరకు భాగస్వాములై విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు.అందరూ యోగాని తమ జీవితంలో భాగం చేసుకుంటూ ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ప్రజలు తమ జీవన విధానంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. ఆరోగ్యానికి ఒక్కొక్క ఆసనం ఒక మాత్రలా పనిచేస్తుందన్నారు. ప్రాణాయామం, భ్రమరి ఆసనాల ద్వారా తక్షణ ఫలితం కనిపిస్తుందని, మిగతా ఆసనాలు ఒకటి, రెండు రోజుల్లో ఫలితాలను ఇస్తాయన్నారు. యోగ సాధన అనేది మనస్సును లగ్నం చేయడంతో పాటు ఏకాగ్రత పెంపొందడంతో పాటు మనిషి జీవన విధానంలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఇంతమంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. జూన్ 21వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5,800 మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేయాలని తెలిపారు. ××ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొను యోగ కార్యక్రమానికి 5 లక్షల మంది ప్రజలు పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నేడు పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో యోగ అభ్యసన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారత ప్రభుత్వ ప్రతిపాదనతో 2014 సంవత్సరంలో 170 దేశాల ఆమోదంతో ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు శాసనసభ్యులు వివరించారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంకావాలన్నారు. భారత సంస్కృతిలో అంతర్భాగం అయిన యోగను ప్రతి రోజూ సాధన చేసినట్లయితే దైనందిన జీవితంలో చురుకుగా ఉండటంతో పాటు ఆరోగ్య కరమైన జీవితం సాగించేందుకు వీలుంటుందన్నారు. ×జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ యోగ యొక్క ప్రాధాన్యత తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నెలరోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. నెల రోజులు పాటు గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రతిరోజు ఉదయం పూట ఎండలో ఉండడం ద్వారా డి విటమిన్ అందుతుందని, కూరగాయలు వంటి ఆహారం తీసుకోవడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం వంటి అలవాట్లతో యోగాని కూడా చేర్చుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ×జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 7.84 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. 128 మందికి మాస్టర్ ట్రైనర్స్ గా యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరు 5,800 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరు గ్రామ స్థాయిలో ప్రజలకు యోగ పై శిక్షణ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో మరియు ప్రతి పట్టణ కేంద్రాల్లో యోగ రోడ్డును నిర్ధారించి ప్రతి రోజూ యోగ సాధన చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యోగ ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర క్యాంపెయిన్ జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలోని వశిష్ట గోదావరి వందల రేవు నందు మే 27న యోగ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నేడు జూన్ 3న పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించుకోగా, జూన్ 9న భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం, జూన్ 16 పేరుపాలెం బీచ్ ఇలా 4 పర్యాటక ప్రదేశాలను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. జూన్ 19న ప్రత్యేకంగా 5 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జూన్ 9వ తేదీన భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించే యోగ అభ్యసన కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డా.శ్రీ వేద, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, తహసిల్దార్ జి.అనిత కుమారి, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు, అస్వస్థులకు, వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు..


**ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు రేషన్ పంపిణీ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





భీమవరం: జూన్ 3, శ్రీ చక్ర దివ్యాంగులు, దీర్ఘకాలిక అస్వస్థులు, వయోవృద్ధులు రేషన్ సరుకులు పొందడంలో చింత లేదని, వారి ఇంటి వద్దనే డీలర్లు అందజేస్తున్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారుమంగళవారం భీమవరం పట్టణం ఏడవ వార్డు గాంధీనగర్ లో స్థానిక రేషన్ డీలర్ నారి నరసింహారావు దీర్ఘకాలం అస్వస్థతతో మంచానికే పరిమితమైన గుమ్మళ్ళ రామారావు, వయోవృద్ధులు సిద్ధిరెడ్డి రామారావు కుటుంబాల ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేస్తున్న రేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జూన్ నెల నుండి మీ ఇంటి వద్దకే డీలర్ స్వయంగా వచ్చి రేషన్ అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో ఆ కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రేషన్ వాహనం ఒక ప్రాంతంలో ఉంచితే అక్కడికి వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వచ్చేదని, అడుగు వేయలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులు, వయోవృద్ధులైన అయిన మాకు ఆ కాస్త దూరం కూడా చాలా భారంగానే ఉండేదన్నారు. ఎవరో ఒకరిని బ్రతిమాలుకుని ఇంటికి చేర్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. రేషన్ వాహనం కూడా ఒకరోజు మాత్రమే వచ్చేదని, అది ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. మాలాంటి వారికి రేషన్ అందజేసే భారాన్ని రేషన్ డీలర్ పై ఉంచి, ఇంట్లోకి తెచ్చిఇచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం చాలా హర్షించదగిన విషయం అన్నారు. గతంలో ఎన్నడు ఇటువంటి అవకాశాన్ని మేము పొందలేదు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లబ్ధిదారునికి వెసులుబాటు ఉన్న సమయంలో రేషన్ సరుకులు నిరభ్యంతరంగా పొందవచ్చునన్నారు. అలాగే దివ్యాంగులు, అస్వస్థతతో మంచానికి పరిమితమైనవారికి, వయో వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ స్వయంగా తీసుకెళ్లి డీలర్లు అందజేస్తున్నారన్నారు. జిల్లాలోని మొత్తం 1,052 చౌక ధరల దుకాణాల పరిధిలో 5,58,019 రేషన్ కార్డులు ఉండగా, జూలై మూడు నాటికి 1,78,583 మంది లబ్ధిదారులు స్వయంగా చౌక ధరల దుకాణానికి వచ్చి రేషన్ తీసుకు వెళ్ళడం జరిగిందని, 32 శాతం రేషన్ పంపిణీ పూర్తయింది అని తెలిపారు. అలాగే జిల్లాలో మొత్తం 70,770 మంది దివ్యాంగులు, వయో వృద్ధులు ఉండగా జూన్ 3 నాటికి 21,050 రేషన్ కార్డుదారులకు స్వయంగా డీలర్ ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందజేయడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుండి మ.12.00 గంటల వరకు మరియు సా.4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు సాధారణ లబ్ధిదారునికి వెసులుబాటు ఉన్న సమయంలో రేషన్ షాపు వద్దకు స్వయంగా వెళ్లి సరుకులను పొందవచ్చుఅన్నారు. మిగిలిన లబ్ధిదారులకు ప్రతినెల ఒకటో తేదీ నుండి 5వ తేదీ మధ్య మ.12.00 గం.ల నుండి సా.4.00 గంటల వరకు రేషన్ డీలర్ స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సరుకులను అందజేస్తారని తెలిపారు. పారదర్శకంగా అమలు చేస్తున్న రేషన్ పంపిణీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రేషన్ పొందడంలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం తహసీల్దార్ రావి రవికుమార్, డీ.ఎస్.ఓ సరోజ, ఏఎస్ఓ రవిశంకర్, సిఎస్ ఆర్ఐ ఏ.సురేష్, వీఆర్వో ఏ సూర్యకాంతం, తదితరులు ఉన్నారు. ...

# వైసిపి ఇన్చార్జి పై కూటమి పార్టీ నేతలు ఫిర్యాదు
# ప్రజా తీర్పును గౌరవించని వారిపై చర్యలు తీసుకోండి




రామచంద్రపురం,జూన్ 3 (శ్రీ చక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కించపరుస్తూ వైసీపీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు తక్షణమే తొలగించి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రామచంద్రపురం నియోజవర్గం కూటమి పార్టీ నేతలు రామచంద్రపురం, ద్రాక్షరామం, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కూటమి పార్టీ నేతలు పెంకే సాంబశివరావు, కొత్తపల్లి శ్రీను, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, మేడిశెట్టి సూర్యనారాయణ,అల్లం శ్రీనివాస్, బళ్ళ శివరామ కృష్ణ, వంశీ, మురళి, మసీను, గోవిందు, తదితరుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశారు. ప్రజల తీర్పుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలో అభివృద్ధి, సంక్షేమంని చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ నాయకులు తమ అధినాయకులను కించపరుస్తూ వెన్నుపోటు దినం పేరుతో ఫ్లెక్సీలు కట్టడం తమ మనోభావాలను దెబ్బతీసింది అన్నారు. అభ్యంతరకరంగా ఉన్న ఫ్లెక్సీలను తక్షణం తొలగించడంతోపాటు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన రామచంద్రపురం వైసిపి నియోజవర్గ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాశరావుపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఫిర్యాదుతోపెట్టిన ఫ్లెక్సీ ల్లో కొంతమేర కనిపిం చకుండా స్టిక్కర్లు అతికించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
బుధవారం జూన్ 04 2025

# కార్పొరేట్ స్టైల్ లో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్

విజయవాడ, జూన్ 3,విజయవాడలో కొత్తగా నిర్మించిన సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభమైంది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ మోడల్ పోలీస్ స్టేషన్‌గా రికార్డు సృష్టించిందని.. ఇది కార్పొరేట్ ఆఫీస్‌లా ఉందన్నారు. ఈ పోలీస్ స్టేషన్‌ను 320 గజాల స్థలంలో రూ. 2 కోట్లతో నిర్మించామని.. రాష్ట్రంలోనే జిమ్ కలిగిన మొట్టమొదటి పోలీస్ స్టేషన్ ఇదే అన్నారు. మహిళలకు, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా దీనిని నిర్మించామని.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 200 కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచడానికి ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ఉపయోగించామని.. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థుల ఆటకట్టిస్తున్నారని ప్రశంసించారు. ఎలాంటి నేరం జరిగినా వెంటనే నిందితులను పోలీసులు పట్టుకుంటున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందన్నారు హోం మంత్రి అనిత. తెనాలిలో రౌడీ షీటర్ల ఘటనపై కూడా స్పందించారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదే.. తప్పు చేసిన వారికి కులం ఏంటి మతం ఏంటి' అన్నారు. 'పోలీసులపై దాడి చేసేవారికి కూడా రాజకీయ రంగు పులమడం సరికాదు.. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారు' అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అమరావతికి వెళ్తే రాళ్లు విసిరి భావ స్వేచ్ఛ ప్రకటన అని అన్నారని.. . టీడీపీ ఆఫీసుపై దాడి చేస్తే తమ కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ అనలేదా అని గతంలో చేసిన కామెంట్స్‌ను ప్రస్తావించారు.తాము పరదాలు కట్టుకునో, దాక్కుని వెళ్లడం లేదని.. ప్రజలతో, ప్రజల మధ్య తిరుగుతున్నామన్నారు హోంమంత్రి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు లేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీస్ శాఖ సీఎం, హోం మంత్రి చేతుల్లో లేదని.. సజ్జల కనుసన్నల్లోనే నడిచిందన్నారు అనిత. తాము పోలీసులకు చట్టపరంగా పని చేసే స్వేచ్ఛను ఇచ్చామని.. వైఎస్సార్‌సీపీ సిగ్గు లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులను అరెస్టు చేస్తూ ప్రజలకు రక్షణ కల్పి?స్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి రవాణా చాలా వరకు తగ్గిందని.. ఒడిశా నుంచి కొంత రవాణా జరుగుతోందన్నారు. అలాగే జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేలో పోలీసులు సైతం పాల్గొంటారన్నారు.'విజయవాడ సత్యనారాయణపురంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ను డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బోండా ఉమమహేశ్వరరావుగారితో కలిసి ప్రారంభించడం జరిగింది. అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్న పదానికి అర్థం చెప్పేలా పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు పోలీస్ స్టేషన్ లోనే యోగా, జిమ్ రూములు నిర్మించడం జరిగింది. మహిళలు ఫిర్యాదు చేయడానికివచ్చిన సమయంలో వారి పిల్లల కోసం ప్లే జోన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ను మోడల్ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దేలా కృషి చేసిన అధికారులకు నా అభినందనలు' అంటూ ట్వీట్ చేశారు.

# తొలకరితో సాగుకు రైతుల సన్నద్ధం

## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి



కర్నూలు,జూన్3(ఆర్ఎన్ఎ): ఖరీఫ్ సీజన్ ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభించేందుకు రంగంలోకి దిగారు. ఇంకా ధాన్యం అమ్ముడు పని రైతులు అలు అసవ్థలు పడుతూనే కొత్త సాగుకు సిద్దపడుతున్నారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వేట ప్రారంభం అవుతుంది. ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో రైతులకు ఏటా భారం పడుతుంది. వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగం అయ్యారు. రాయలసీమలో సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబంధించి రిజస్ట్రేషన్ పనులు మొదలయ్యాయి. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాక నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టు-బడులు ఖర్చు చేయాల్సి ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక అన్నదాత సుఖీభవ అమలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

# వెన్నుపోటుకి బ్రాండ్ అంబాసిడర్ జగన్

**వెన్నుపోటు,గొడ్డలి వేటు, పేటెంట్ జగన్‌దే**
**తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచింది ఎవరో ప్రజలకు తెలీదా**
**ఎస్సీ, ఎస్టీ, బీసీల పథకాలు ఎత్తేసి వెన్నుపోటు పొడిచింది నువ్ కాదా**
**ఐదేళ్లలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను వెన్నుపోటు పొడిచింది నువ్వు కాదా**
**తన హయాంలోని వరుస కుంభకోణాలు బయట పడుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జగన్ రెడ్డి**
**ప్రజాదృష్టిని మళ్లించడానికి ధర్నాలు, ఆరోపణలు**
**మీడియా సమావేశంలో మంత్రి సుభాష్ ఘాటు విమర్శలు**



రామచంద్రపురం, జూన్ 3(శ్రీచక్ర)రాష్ట్ర ప్రజలనే కాకుండా, సొంత తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన సంస్కృతి జగన్మోహన్ రెడ్డి దని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ తీవ్రంగా విమర్శించారు. తాడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రాష్ట్ర ప్రజలను, తన తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన ఘన చరిత్ర జగన్ రెడ్డి దేనని ఆక్షేపించారు. సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు, ఒక ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లను విమర్శించే నైతిక హక్కు జగన్కు లేదన్నారు. జగన్ పరిపాలనలో ఏడాదిలో 10 శాతం హామీలు కూడా అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో 70 శాతం హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ జగన్ అండ్ పార్టీ అన్నారు. ఎత్తుకొని పెంచిన సొంత బాబాయిని గొడ్డలి పోటుతో హత్య చేసిన వారిని కాపాడుతూ బాబాయ్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని, మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరితమైన నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలను హరించారని, మెగా డీఎస్సీపై మాట తప్పి నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్ లు రద్దు చేసి కార్మికులు, పేద ప్రజలను ఆకలితో ఉంచడం నిజం కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 70 శాతం హామీలు నెరవేర్చామని, అన్న ఎన్టీఆర్ ఇచ్చిన 30 రూపాయలు పెన్షన్ను గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల రూపాయల పెన్షన్ అందించిదని, కూటమి ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన పెన్షన్ను ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే రూ.4 వేల పెన్షన్ పెంచి అమలు చేశామని, 16,347 డీఎస్సీ పోస్టులపై మొదటి సంతకం చేసి మొదటి మాట నిలబెట్టుకున్నా మన్నారు. రూ. 2684 కోట్ల రూపాయలతో దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అధికారం చేపట్టిన వెంటనే రూ.1200 కోట్లతో 20 వేల కిలోమీటర్ల రోడ్లపై గుంతలు పూడ్చి రోడ్లు బాగు చేసామన్నారు. వర్షాలువల్ల పాడైన రోడ్లను మరమ్మత్తులు చేస్తున్నామని, మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోని రద్దుచేసి మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ. 20 వేల ఆర్థిక సహాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందించామన్నారు. 203 అన్నా క్యాంటీన్లుపునః ప్రారంభించి, 21 దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చెత్తపన్ను రద్దు చేశామని, ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు రూ. 47,456 కోట్లు కేటాయించి నాయిబ్రాహ్మణులకు 25 వేల రూపాయల వేతనం పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టీ రద్దుచేసి పవర్ లూమ్స్ 500 యూనిట్ల, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే హామీలను నెరవేర్చిన ప్రభుత్వనీ మరొకటి లేదన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా సరా వేగంతో అభివృద్ధి చేస్తూ త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తు సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. జగన్ వెన్నుపోటు రాజకీయాలు, ధర్నాలు ప్రజలు గమనిస్తున్నారని, జగన్ ముఠా దుష్ప్రచారాలు కుట్రలు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. జగన్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి మంత్రి లోకేష్ తో డిబేట్ కు సిద్ధమా అని సవాల్ విసిరారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం జగన్ దే నన్నారు. నా ఎస్సీలు, ఎస్టీలు,నా బీసీలు అంటూ కపట ప్రేమ నటించి వారి సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేసిన అసలు సిసలైన వెన్నుపోటుదారుడు జగన్ రెడ్డి అని ఆక్షేపించారు.

# నకిలీ విత్తనాలు ముంచేస్తున్నాయి...

ఏలూరు, జూన్ 3, నకిలీ విత్తనాల వల్ల పంటలు సరిగా పండవు. తెగుళు ,, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. కల్తీ, నకిలీ విత్తనాలు అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ అవసరం.నకిలీ విత్తనాల వల్ల పంట తెగుళ్లకు గురవుతుంది. దిగుబడి తగ్గుతుందితెలంగాణతో సహా అనేక రాష్ట్రాలు, కల్తీ విత్తనాల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీయడం కాదు. అంతకుమించి రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వారి ఆశలను చెదరగొడుతోంది. రుతుపవనాలు ఆశలు చిగురింపజేసే వేళ, నకిలీ విత్తనాల వ్యాప్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తోంది.నకిలీ విత్తనాల సమస్య లోతుగా పాతుకుపోయింది. రైతులు, మెరుగైన దిగుబడుల ఆకాంక్షతో, లేదా తక్కువ ధరలకు ఆశపడి, మోసపూరిత వ్యాపారుల వలలో పడుతున్నారు. ఈ విత్తనాలు నాణ్యతలేనివి కావడంతో, పంటలు సరిగా పండవు. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని వెూస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు.ఈ సమస్యను అరికట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఉదాహరణకు, తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించడం, సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో మరింత సమగ్రమైన, నిరంతర, బహుముఖ న్యాయపరమైన కార్యాచరణ అవసరంరాష్ట్రాలు తమ సొంత విత్తన చట్టాలను రూపొందించాలని ఆకాంక్షిస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర విత్తన చట్టం 1966 పరిమితులు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కేంద్ర చట్టం కింద నేరాలకు విధించే శిక్షలు చాలా తక్కువగా (మొదటి నేరానికి ?500 జరిమానా) ఉండటం, అక్రమ వ్యాపారులకు స్వేచ్ఛనిస్తోంది. రాష్ట్రాలు తమ సొంత చట్టాలను తీసుకురావడాన్ని కేంద్రం నిలిపివేయమని సూచించడం కేంద్ర చట్టానికి సవరణలు పెండింగ్‌లో ఉన్నందున, ఒక నియంత్రణపరమైన గందరగోళాన్ని సృష్టిస్తుంది.తెలంగాణ 2017లో తన సొంత చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది, అది కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ఈ అధికార పరిధికి సంబంధించిన గందరగోళం రాష్ట్రాలు తమకు తగిన కఠినమైన శిక్షలను విధించకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన నిబంధనలను అమలు చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మరింత కఠినమైన కేంద్ర చట్టం లేదా రాష్ట్రాలకు తమ సొంత కఠినమైన నిబంధనలను, రైతుల కోసం త్వరితగతిన న్యాయ సహాయాన్ని అందించడానికి అధికారం ఇవ్వడం అత్యవసరం.ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమష్టి సహకార ప్రయత్నం అవసరం, ప్రతి శాఖకు నిర్దిష్ట కీలక బాధ్యతలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఈ పోరాటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. మార్కెట్‌లో విక్రయించే అన్ని విత్తనాలకు కఠినమైన పరీక్షలు ధృవీకరణ ప్రక్రియలను అమలు చేయాలి. తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల నాణ్యత నియంత్రణ విభాగాలు ప్రయోగశాలల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలి. లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలను విక్రయించేలా చూసుకోవాలి. వారి స్టాక్‌లను ప్రామాణికత నాణ్యత కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, నిజమైన విత్తనాలను గుర్తించడం, గుర్తింపు పొందిన డీలర్ల నుండి కొనుగోలు చేయడం, బిల్లులు అడగడం విత్తన ప్యాకెట్లను సాక్ష్యంగా ఉంచుకోవడం గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన నిరంతర కార్యక్రమాలను నిర్వహించాలి. వ్యవసాయ పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి, విత్తన రిటైల్ అవుట్‌లెట్లు వ్యక్తిగత విక్రేతలను పర్యవేక్షించాలి, ఉల్లంఘనలపై తక్షణమే చర్య తీసుకోవాలి. తయారీదారుల నుండి రైతుల వరకు విత్తనాల మూలాన్ని కదలికను ట్రాక్ చేయడానికి వ్యవస్థలను అమలు చేయాలి, ఉదాహరణకు బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.రెవెన్యూ శాఖ విత్తన నాణ్యతలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల ద్వారా కీలకమైన సహాయక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్లు, పరిపాలనా అధిపతులుగా, వ్యవసాయ పోలీసు శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడంలో, సంయుక్త టాస్క్‌ఫోర్స్‌లు సమర్థవంతంగా పనిచేసేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషిస్తారు.ఖచ్చితమైన భూ రికార్డులు రైతు డేటాబేస్‌లను నిర్వహించడం వల్ల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవచ్చు. నేరస్థులపై ఖఠ చట్టం వంటి చట్టాలను అమలు చేయడంలో, చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకోవడం ద్వారా న్యాయ ప్రక్రియను సులభతరం చేయాలి.పోలీసు శాఖ అక్రమ వ్యాపారంపై చర్యలు అమలు చేసే విభాగం. నకిలీ విత్తనాలు రాష్ట్ర సరిహద్దుల గుండా అక్రమంగా రవాణా అవుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల నుండి ఇలాంటి ప్రవాహాన్ని నిరోధించడానికి రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర రాష్ట్రాల పోలీసు విభాగాలతో సమన్వయం అవసరం. కేసులు త్వరగా నమోదు అయ్యేలా చూసుకోవాలి దర్యాప్తులు సమగ్రంగా జరిగి, నేరాలకు శిక్షలు పడేలా చూడాలి.జైలు శిక్ష గణనీయమైన జరిమానాలతో సహా కఠినమైన శిక్షలను విధించడానికి కేంద్ర విత్తన చట్టానికి తక్షణ సవరణల కోసం రాష్ట్రాలు ఒత్తిడి చేయాలి, లేదా రాష్ట్రాలకు సమర్థవంతంగా చట్టాలు చేయడానికి మరింత స్వయంప్రతిపత్తి కల్పించాలి. వ్యవస్థాపరమైన చట్టపరమైన సంస్కరణలు అత్యవసరం. విత్తన ధృవీకరణను తప్పనిసరి పారదర్శక ప్రక్రియగా మార్చాలి. స్పష్టమైన లేబుల్స్, ఖీఖీ కోడ్‌లు ఉండాలి. వీటి ద్వారా ధృవీకరణ వివరాలు, విత్తన మూలం, నాణ్యత హామీని తనిఖీ చేయడానికి వీలు కల్పించాలి.తయారీదారుల నుండి రైతుల వరకు విత్తన విక్రయాలను ట్రాక్ చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను అమలు చేయాలి. ఇది అన్ని విత్తన లావాదేవీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ప్రత్యేక ఖీఖీ కోడ్ ఉండాలి, దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు విత్తనం యొక్క పూర్తి సమాచారం (తయారీదారు, బ్యాచ్ నంబర్, ధృవీకరణ, గడువు తేదీ) పొందగలిగేలా చేయాలి.స్థానిక భాషలో, మీడియా, రైతు ఉత్పత్తి సంస్థలు ఉపయోగించి విస్తృతమైన, ఏడాది పొడవునా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. నిజమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, లేబుల్‌లను ఎలా చదవాలి, కొనుగోలు రసీదులు ఖాళీ ప్యాకెట్‌లను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలి. ఖీఖీ కోడ్‌లను ఉపయోగించి విత్తనాల ప్రామాణికతను ఎలా తనిఖీ చేయాలో వారికి శిక్షణ ఇవ్వాలి. అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అంకితమైన హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.జిల్లా, మండల స్థాయిలలో వ్యవసాయ, పోలీసు రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌లను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. వారికి స్పష్టమైన ఆదేశాలు జవాబుదారీతనాన్ని ఇవ్వాలి. సీనియర్ అధికారులచే క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం చాలా ముఖ్యం. గ్రామ స్థాయి కమిటీలు, రైతు సంఘాలను విత్తన నాణ్యతను పర్యవేక్షించడంలో అక్రమాలను నివేదించడంలో భాగస్వామ్యం చేయాలి. రైతులు ప్రభుత్వ ఏజెన్సీల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి. అధిక-నాణ్యత, నాణ్యమైన విత్తనాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి చట్టబద్ధమైన విత్తన కంపెనీలకు ప్రోత్సాహకాలు మద్దతును అందించాలి, తద్వారా చౌకైన, నకిలీ ప్రత్యామ్నాయాలకు డిమాండ్‌ను తగ్గించవచ్చు.నకిలీ కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా పోరాటం రాష్ట్రాల వ్యవసాయ భవిష్యత్తు కోసం చేసే పోరాటం. దీనికి అచంచలమైన నిబద్ధత, అంతర్-విభాగాల సహకారం, రైతుల నుండి చురుకైన భాగస్వామ్యం అవసరం. అప్పుడే రాష్ట్రాలలో నాటిన ప్రతి విత్తనం రైతు ఆశలకు ప్రతీకగా నిలుస్తుంది, మోసానికి తావుండదు.

# విలవిలలాడుతున్న సోమశిల చేప



నెల్లూరు, జూన్ 3, సోమశిల చేప విలవిలలాడుతోంది. చేపల వేట నిషేధ సమయంలోనూ అక్రమంగా చేపల వేట యథేచ్ఛగా కొనసాగుతుండటంతో నిజమైన మత్స్యకారుల ఉపాధికి గండి పడుతోంది. సైజు రాకుండానే చేపలను అక్రమ వేటగాళ్లు ఊడ్చేస్తుండటంతో మత్స్య సంపద ఖాళీ అవుతోంది. అలివి గాని చేపలవేటతో ఎదుగుదల లేకుండానే చేప పిల్ల బయటపడి ఎండిపోతోంది. నిషేధిత వలతో సోమశిల లో సైజుకు రాని చిన్న పిల్ల చేపలను సైతం ఊడ్చి వేస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల నుండి ఒంటిమిట్ట, గోపవరం, అట్లూరు మండలాల పరిధిలోని సోమశిల బ్యాక్ వాటర్ లో యథేచ్ఛగా చేపల వేట సాగుతున్నా.. వాహనాల్లో చేపలను తరలిస్తున్నా అటు మత్స్యశాఖ అధికారులు కానీ ఇటు అటవీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేపల మాఫియాకు అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. చేపల [redacted] రోజుకు లక్షలాది రూపాయల మత్స్య సంపదను తోడేస్తున్నారు. 3 [redacted] వెనక జలాల్లో వందల సంఖ్యలో వేటగాళ్లు జాతరను తలపించేలా చేపలవేట సాగిస్తున్నారు. రిజర్వు ఫారెస్ట్ లో కి వెళ్లేందుకు అనుమతులు లేకున్నా వాహనాలు వెళుతూనే ఉన్నాయి. కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన వేటగాళ్లు చేపలు వేటాడితే ఆ చేపలను వ్యాపారుల వాహనాల్లో బయటకు తరలిస్తున్నారు.సోమశిల బ్యాక్ వాటర్స్ లో చేపల మాఫియా పిల్ల,పెద్ద చేపలన్న తేడా లేకుండా వూడ్చేస్తోంది చేపల వేటలో ఆరితేరి, అనుభవం కలిగిన కోస్తా జిల్లాలోని కాకినాడ,తుని తదితర ప్రాంతాల వేటగాళ్ళను తీసుకొచ్చి మరీ మాఫియా చేపలవేట సాగిస్తోంది. అలివి వల వినియోగంపై నిషేధం ఉ న్నప్పటికీ, వీటితోనే వేటాడుతుండడంతో సైజుకు రాని చిన్న చేపలు, ఎదుగుదల లో ఉండే చేపలు సైతం బయట పడుతున్నాయయి. ఈ కారణంగా చేపలు పెద్దవి కాకుండా మత్స్య సంపదకు గండి కొడుతున్నారు . నలుసు లాంటి చేపలు కుప్పలు కుప్పలుగా పడేయడం, చిన్న చేపలను ఎండవేసి టన్నుల కొద్దీ అమ్ముకో వడం జరుగుతుంది.చేపలు పట్టే వారికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇచ్చే లైసెన్స్ లు జిల్లాలో 30 నుంచి 40 మందికి మాత్రమే ఉండగా వాటిని అడ్డుగా పెట్టుకుని వందల మందితో చేపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం 20 వేల రూపాయలు కోస్తా ప్రాంతంలో మత్స్య కారులు తీసుకుంటూ ఇక్కడికి వచ్చి చేపలు పట్టడం జరుగుతుంది. జిల్లాలో ఉండే లైసెన్స్ లు కూడా చాలా మటుకు ఫోటోలు ఒకరివి ఉంటే మరొకరి పేరు తో లైసెన్స్ ఉంటుందని సమాచారం.ఈ రకంగానూ అక్రమాలు చోటు చేసుకుంటున్నా యి. గతంలో ఒక అధికారి వీటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడంతో తో కొందరు మళ్ళీ లైసెన్స్ లు కోర్టు ద్వారా తీసుకున్నట్లు సమాచారంచేపల మాఫియా దాటికి అసలైన మత్స్యకారులు నానా కష్టాలు పడుతున్నారు. సోమశిల లో చేపలు ఎదిగితే అవి వర్షాకాలంలో సగిలేరు. పెన్నా నదులు ప్రవహించేటప్పుడు నీటికి ఎదురెక్కి వస్తాయి. దీంతో వీటి ప్రాంతాల పరివాహ ప్రాంత అడుగుల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళి జీవనం సాగిస్తుంటారు.ప్రస్తుతం ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో చివరకు కూలీ పనులకు వెళుతున్నారు. సోమశిల బ్యాక్ వాటర్ లోని గోపవరం ,అట్లూరు , ఒంటిమిట్ట సాగుతోంది, గోపవరం మండలం లోని గట్టుపల్లి ,బ్రాహ్మణ ,ప్రాంతాలు అట్లూరు మండలంలోని బ్యాక్ వాటర్ ప్రాంతంలో చేపల మాఫియా కూలీలను తిష్ట వేయించి వేటాడిస్తోంది.




# ఆర్‌సీబీకి గుడ్‌న్యూస్.. ఫైనల్‌కు ముందు జట్టుతో చేరిన విధ్వంసక ఓపెనర్..!




అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరుగనున్నది. పంజాబ్ కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నది. ఈ మ్యాచ్‌కు ముందు ఓపెనర్ ఫిల్ సాల్ట్ జట్టుతో చేరాడు. పంజాబ్‌తో జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత ఫిల్ సాల్ట్ ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయాడు. తన భార్య తొలిబిడ్డకు జన్మనివ్వడంతో స్వదేశానికి వెళ్లాడు. తిరిగి మంగళవారం వేకువ జామున 3 గంటల సమయంలో తిరిగి జట్టుతో చేరాడు. మ్యాచ్‌కు కొద్దిగంటల ముందు విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ చేరడంతో జట్టు బలం పెరిగింది.ఫిల్ సాల్ట్ ఈ సీజన్‌లో ఆర్‌సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో జట్టును ఫైనల్‌కు చేరాడు. ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడని వార్తలు వచ్చాయి. సోమవారం జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్‌కు సైతం దూరమయ్యాడు. ఫైనల్‌కు కొద్దిగంటల ముందు అహ్మదాబాద్‌కు చేరడంతో జట్టులో ఉత్సాహం నెలకొన్నది. ఫిల్ సాల్ట్ ఈ సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున మెరుగ్గా రాణించాడు. ఇప్పటి వరకు 12 మ్యాచుల్లో 35.18 సగటు 175.90 స్ట్రయిక్ రేట్‌తో 387 పరుగులు చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై 27 బంతుల్లో 6 ఫోర్లు, మూడు సిక్సర్లతో అజేయంగా 56 పరుగులు చేశాడు.పంజాబ్ నిర్దేశించిన 102 పరుగుల లక్ష్యాన్ని ఎనిమిది వికెట్లు, 60 బంతులు మిగిలి ఉండగానే గెలువడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఈ మ్యాచ్‌కు టిమ్ డేవిడ్ దూరమయ్యే అవకాశం ఉంది. లక్నోలోని ఎకానాలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకోలేదు. దాంతో మ్యాచ్‌కు దూరం కానున్నాడు. టిమ్ డేవిడ్ స్థానంలో లియామ్ లివింగ్ స్టోన్ తుదిజట్టులోకి వచ్చే అవకాశం ఉన్నది. లేకపోతే న్యూజిలాండ్‌కు చెందిన ఆటగాడు టిమ్ సీఫెర్ట్‌ని తీసుకునే ఛాన్స్ ఉంది. ఇద్దరిలో తుదిజట్టులో ఆర్‌సీబీ టీమ్ మేనేజ్‌మెంట్ ఎవరికి చోటు కల్పిస్తుందో వేచి చూడాల్సిందే.

# ఆ ఐదుగురు ఔట్.. ముంబై ఇండియన్స్ వదిలేసే ఆటగాళ్ల జాబితా ఇదే!

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2కే పరిమితమైంది. అసాధారణ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకున్న ముంబై ఇండియన్స్.. క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. వరుస ఓటములతో ఈ టోర్నీని ప్రారంభించిన ముంబై ఇండియన్స్.. జస్‌ప్రీత్ బుమ్రా రాకతో విజయాల బాట పట్టింది. వరుసగా 6 విజయాలు నమోదు చేసి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంది.ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది. కానీ కీలక మ్యాచ్‌లో తడబడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం ముంబై ఓటమిని శాసించింది. ఫైనల్ చేరకున్నా ముంబై ఇండియన్స్ జట్టు బలంగానే ఉంది. కానీ జట్టు లోపాలను సరిదిద్దుకునేందుకు ముంబై ఇండియన్స్ కొంతమంది ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది. వారి స్థానాల్లో ప్రత్యామ్నాయ ఆటగాళ్లను ఎంచుకోనుంది. 1. రోహిత్ శర్మ..

ఐపీఎల్ 2026 సీజన్‌కు రోహిత్ శర్మ అందుబాటులో ఉండే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే తన లక్ష్యమని చెప్పాడు. కానీ ప్రస్తుతం 38 ఏళ్ల వయసున్న రోహిత్ శర్మకు ఫిట్‌నెస్ సవాల్‌గా మారనుంది. కేవలం వన్డే ఫార్మాట్ ఆడుతూ రిథమ్ అందుకోవడం చాలా కష్టం. ఈ క్రమంలోనే అతను ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఈ సీజన్‌లో రోహిత్ శర్మ పర్వాలేదనిపించాడు. 15 మ్యాచ్‌ల్లో 4 హాఫ్ సెంచరీలతో 418 పరుగులు చేశాడు. ఒకవేళ అతను రిటైర్మెంట్ ప్రకటించకుండా అందుబాటులో ఉంటే జట్టులో కొనసాగుతాడు. లేదంటే జట్టుకు దూరమవుతాడు.



2.సత్యనారయణ రాజు

తెలుగు ప్లేయర్ సత్యనారయణ రాజును ముంబై ఇండియన్స్ వదులకునే అవకాశం ఉంది. బుమ్రా గైర్హాజరీలో అతనికి అవకాశం ఇవ్వగా.. సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 2 మ్యాచ్‌లు ఆడి 13.25 ఎకానమీతో ఒకే ఒక్క వికెట్ తీసాడు. అతన్ని వదిలేసి మరో భారత పేసర్‌ను ముంబై ఇండియన్స్ ఎరుకోవచ్చు.

3.దీపక్ చాహర్

ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారీ ధర పెట్టి కొనుగోలు చేసిన దీపక్ చాహర్‌ను కూడా ముంబై వదిలేయవచ్చు. అతను జట్టు ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 14 మ్యాచ్‌లు ఆడి 9.17 ఎకానమీతో 11 వికెట్లు మాత్రమే తీసాడు. కీలక మ్యాచ్‌ల ముందు గాయపడి జట్టుకు తీరని నష్టం 2025: కొంపముంచిన అశ్వని కుమార్.. గెలిచే మ్యాచ్‌లో ఓడిన ముంబై"ఎఖఒ 2025: కొంపముంచిన అశ్వని కుమార్.. గెలిచే మ్యాచ్‌లో ఓడిన ముంబై"

4. జానీ బెయిర్ స్టో..

తాత్కలిక రిప్లేస్‌మెంట్‌గా వచ్చిన జానీ బెయిర్ స్టోను కూడా ముంబై ఇండియన్స్ వదిలేయాల్సిందే. ర్యాన్ రికెల్టన్ స్థానంలో వచ్చిన జానీ బెయిర్ స్టో రెండు మ్యాచ్‌ల్లో దుమ్మురేపాడు. అతన్ని జట్టులో కొనసాగించాలనుకున్నా.. బీసీసీఐ అనుమతించదు. ఈ క్రమంలోనే ర్యాన్ రికెల్టన్‌ను వదిలేసి ఐపీఎల్ 2026 మినీ వేలంలో జానీ బెయిర్ స్టోను తీసుకోవచ్చు. లేదంటే ర్యాన్ రికెల్టన్ ఉంచుకొని బ్యాకప్‌గా జానీ బెయిర్ స్టోను కొనుగోలు చేయవచ్చు.

5.ముజీబ్ ఉర్ రెహ్మాన్..

అఫ్గాన్ స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ కు రిప్లేస్‌మెంట్‌గా జట్టులోకి వచ్చిన ముజీబ్ ఉర్ రెహ్మాన్‌ను కూడా ముంబై వదిలేయనుంది. అతను ఒకే ఒక్క మ్యాచ్ ఆడి తీవ్రంగా నిరాశపర్చాడు. అంతేకాకుండా ముంబై ఇండియన్స్ ప్లేయింగ్ ఎలెవన్ కాంబినేషన్‌కు సెట్ అవ్వడం లేదు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసే ఛాన్స్ ఉంది.

# ఫైనల్‌లో ఎవరు గెలుస్తారు?.. యోగరాజ్ సింగ్ కీలక ప్రకటన

ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ ఈ రోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగనుంది. రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటివరకు ఈ రెండు జట్లలో ఏదీ కూడా ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఐపీఎల్ కొత్త ఛాంపియన్‌ను పొందబోతోంది. అయితే ఐపీఎల్ ఫైనల్ గురించి చాలా అంచనాలు ఉన్నాయి. ఆ తర్వాత మాజీ క్రికెటర్ యోగరాజ్ కింగ్ కూడా ఈ సారి ఫైనల్‌లో ఏ జట్టు గెలుస్తుందో అంచనా వేశారు.మాజీ లెజెండరీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ ఏఎన్ఐతో మాట్లాడుతూ.. పంజాబ్ కింగ్స్ బౌలర్లు విరాట్ కోహ్లీని ముందుగానే ఔట్ చేయలేకపోతే వారు ఇబ్బందుల్లో పడతారన్నారు. విరాట్ కోహ్లీ ఔట్ కాకపోతే వారు 200 లేదా 300 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించగలరని చెప్పుకొచ్చారు. విరాట్ కోహ్లీ 10 ఓవర్లలోపు ఔట్ అయితే పంజాబ్ గెలవగలదని తాను భావిస్తున్నానన్నారు. పంజాబ్‌కు శ్రేయస్ అయ్యర్ రూపంలో గొప్ప కెప్టెన్, ఆటగాడు ఉన్నాడన్నారు. ఆర్సీబీలో విరాట్ కోహ్లీ ఉండగా.. పంజాబ్ జట్టులో శ్రేయస్ ఉన్నారని చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ విరాట్ కోహ్లీ, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ల మధ్య జరుగుతోందన్నారు. విరాట్ కోహ్లీ ఆర్సీబీ కోసం మ్యాచ్ గెలవగలిగితే.. శ్రేయస్ అయ్యర్ ఏ పరిస్థితిలోనైనా పంజాబ్ కోసం గెలవగలడని.. పంజాబ్ గెలవాలని యోగరాజ్ సింగ్ కోరుకున్నారు.ఈ సీజన్‌లో విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లు ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఐపీఎల్ 2025లో 146.53 స్ట్రైక్ రేట్‌తో 614 పరుగులు చేశాడు. ఇందులో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన గత మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ముందుగానే ఔటయ్యాడు. మరోవైపు శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ ఇప్పటివరకు 16 మ్యాచ్‌ల్లో 175.80 స్ట్రైక్ రేట్‌తో 603 పరుగులు చేశాడు. ఇందులో 6 అర్థ శతకాలు ఉన్నాయి.ఐపీఎల్ క్వాలిఫయర్-2లో ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ 87 పరుగులతో అజేయంగా నిలిచాడు. అందులో 8 సిక్సర్లు ఉన్నాయి.

# ఫైనల్‌కి ముందు ఆర్‌సిబికి షాక్.. కీలక ఆటగాడు ఆడటం డౌటే



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ తుదపోరుకు రంగం సిద్ధమైంది. బుధవారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో సమవుజ్జీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయ. 18 సీజన్లుగా ఈ రెండు జట్లుఒకసారి కూడా టైటల్‌ని గెలవలేదు. దీంతో ఈ సీజన్‌లో కొత్త ఛాంపియన్ వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు ఆర్‌సిబికి ఊహించని షాక్ తగిలింది. జట్టు కీలక ఆటగాడు ఫైనల్ మ్యాచ్‌లో ఆడే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సిబి ఆటగాడు టిమ్ డేవిడ్‌కుగాయమైంది.దీంతో ఆ తర్వాత జరిగిన రెండు మ్యాచ్‌లకు అతను దూరమయ్యాడు. అయితే ఫైనల్స్ సమయానికి టిమ్ డేవిడ్ కోలుకుంటాడని ఆర్‌సిబి యాజమాన్యం భావించింది. కానీ, అతను ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది. ఈ విషయం గురించి ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ మాట్లాడుతూ.. "టిమ్ డేవిడ్ గాయం తీవ్రతపై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ప్రస్తుతం అతను మా వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. సాయంత్రం లోపు నాకు క్లారిటీ వస్తుంది" అని అన్నాడు.

# ఇదెక్కడి మాస్ రా మావా..? ఆర్‌సిబికి దిష్టి తగలొద్దని.. వీళ్లు చూడండి ఏం చేశారో?




ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య నేడు ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అహ్మాదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ ట్రోఫీ కోసం ఈ రెండు జట్లు తలపడుతున్నాయి. ఇప్పటి వరకు ఈ రెండు టీమ్స్ కూడా ఐపీఎల్ ట్రోఫీ లేదు. అందుకే ఎలాగైనా ఈ సారి తొలి కప్పు కొట్టాలని ఇటు ఆర్సీబీ, అటు పంజాబ్ కింగ్స్ పట్టుదలతో ఉన్నాయి. ఆయా టీమ్స్ ను అభిమానించే వాళ్లు కూడా తమ అభిమాన జట్టు కప్పు కొట్టాలని పూజలు, ప్రార్థనలు చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్సీబీ అభిమానులైతే సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న టీమ్ ఆర్సీబీ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.అయితే ఈ సీజన్ మొత్తం అద్భుతంగా ఆడి, క్వాలిఫైయర్ 1లో ఇదే పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్సీబీ ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఫైనల్‌లో కూడా బాగా ఆడి తమ టీమ్ కప్పు కొట్టడం ఖాయమని ఆర్సీబీ అభిమానులు ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఆర్సీబీకి దిష్టి తగలకుండా ఉండేందుకు బెంగళూరులో ఓ అభిమాని తన కారు నిండా నిమ్మకాయలు, మిరపకాయలు కట్టి.. యాంటీ నజర్(దిష్టి) స్క్వాడ్ అంటూ బోర్డు పెట్టుకొని బెంగళూరు రోడ్లపై హల్‌చల్ చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరి ఆర్సీబీ అభిమానులు కోరుకున్నట్లే ఆర్సీబీకి ఏ దిష్టి తగలకుండా వాళ్లు కప్పు కొడతారో లేదో చూడాలి.

# ట్రోఫీ గెలిస్తే విరాట్ కోహ్లీ ఐపీఎల్‌కు వీడ్కోలు?

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ గత నెలలో టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన సంగతి తెలిసిందే. ఆయన నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు కోహ్లీ భారత్ తరఫున వన్డే క్రికెట్ మాత్రమే ఆడుతున్నాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత ఆర్సీబీ ఐపీఎల్ 2025లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ సారి విరాట్ కోహ్లీ తన తొలి ఐపీఎల్ ట్రోఫీని కూడా గెలుచుకోవచ్చు. ఇప్పుడు ఐపీఎల్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ రిటైర్ కావచ్చనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కింగ్ కోహ్లీ గురించి కీలక ప్రకటన చేశాడు.ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని విరాట్ కోహ్లీని కోరారు. గతంలో బీసీసీఐ కోశాధికారిగా ఉన్న అరుణ్ ధుమాల్ ఇకపై అధికారికంగా ఆ సంస్థతో సంబంధం కలిగి లేరు. కానీ ఐపీఎల్‌ను బీసీసీఐ నిర్వహిస్తుంది కాబట్టి అతను ఇప్పటికీ బోర్డు అధికారిగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్సీబీ టైటిల్ గెలిస్తే ఐపీఎల్ నుంచి కూడా తన రిటైర్మెంట్ ప్రకటించవచ్చనే ప్రశ్నకు సమాధానంగా అరుణ్ ధుమాల్ కీలక విషయాలను చెప్పుకొచ్చాడు.విరాట్ కోహ్లీ టీ20లు, టెస్టుల నుంచి రిటైర్ కావడంతో విరాట్ కోహ్లీ ప్రదర్శనను చూసేందుకు ప్రపంచానికి వన్డేలు, ఐపీఎల్ మాత్రమే మిగిలి ఉన్నాయని అరుణ్ ధుమాల్ అన్నారు. కానీ కొంతమంది అభిమానులు విరాట్ ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తారని భయపడుతున్నట్లు పేర్కొన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదటి సారి ఐపీఎల్ టైటిల్‌ను గెలిచేందుకు కేవలం ఒక అడుగు దూరంలో ఉందని చెప్పుకొచ్చారు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌కు వీడ్కోలు పలుకుతాడని తాను అనుకోవడం లేదన్నారు. తాను దానిని ఆశించనన్నారు.మంగళవారం ఆర్సీబీ ఐపీఎల్ గెలిస్తే విరాట్ కోహ్లీ తన టెస్ట్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అరుణ్ ధుమాల్ కోరారు. విరాట్ క్రికెట్ కు గొప్ప రాయబారి అని కొనియాడారు. టెన్నిస్‌కు జకోవిచ్ లేదా రోజర్ ఫెదరర్ ఉన్నట్లే క్రికెట్‌కు విరాట్ కోహ్లీ అని తాను చెబుతానన్నారు. కాబట్టి విరాట్ ఐపీఎల్ ఆడటం కొనసాగించాలని తాను కోరుకుంటున్నానన్నారు. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలనే తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని తాను విరాట్ కోహ్లీని కోరుతున్నానన్నారు.




# మూత్రం నుంచి నురగ, దుర్వాసన వస్తుందా?



మూత్రం నుంచి నురగ లేదా దుర్వాసన వస్తుంటే దానికి అనేక కారణాలు ఉంటాయి. కొన్నిసార్లు అవి సాధారణమైనవి కాగా, మరికొన్నిసార్లు అవి అంతర్లీనంగా దాగివున్న ఆరోగ్య సమస్యలను సూచించేవి కావొచ్చు. వాస్తవానికి మూత్రం నుంచి నురగ వస్తుంటే మీ శరీరంలో నీటిలోపం తలెత్తిందని అర్థం. తగినంత నీరు తాగకపోతే మూత్రం మరింత గాఢంగా కేంద్రీకృతమవుతుంది. దీనివల్ల మూత్రంలో ప్రోటీన్ వంటి పదార్థాలు అధిక సాంద్రతలో ఉండి నురగ ఏర్పడవచ్చు.కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు మూత్రాశయం నిండినప్పుడు లేదా వేగంగా మూత్ర విసర్జన చేసినప్పుడు, టాయిలెట్‌లోని నీటితో మూత్రం కలిసినప్పుడు తాత్కాలికంగా నురగ ఏర్పడుతుంది.కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు, అవి ప్రోటీన్‌ను రక్తం నుండి ఫిల్టర్ చేయలేక మూత్రంలోకి లీక్ చేస్తాయి. మూత్రంలో అధిక ప్రోటీన్ ఉండటం వల్ల నురగు వస్తుంది. ఇది కిడ్నీ వ్యాధికి లేదా కిడ్నీల పనితీరులో లోపానికి సంకేతం కావచ్చు. దీన్ని ప్రోటీన్యూరియా అంటారు. మూత్రంలో అధిక చక్కెర ఉండటం వల్ల కూడా నురగ ఏర్పడవచ్చు. అధిక చక్కెర మూత్రపిండాలపై భారాన్ని పెంచి ప్రోటీన్ లీకేజీకి కూడా దారితీస్తుంది. అధిక రక్తపోటు కూడా మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేసి, ప్రోటీన్యూరియాకు కారణం కావచ్చు. అరుదుగా మూత్రాశయం నుండి మూత్రాశయానికి గాస్ లీక్ అయితే నురగ ఏర్పడుతుంది.దుర్వాసన రావడానికి కారణాలునీరు తక్కువగా తాగినప్పుడు మూత్రం గాఢంగా మారి, అమ్మోనియా వాసన వంటి బలమైన వాసన వస్తుంది. మూత్రపిండాల ఇన్ఫెక్షన్లు మూత్రం నుంచి బలమైన, దుర్వాసన రావడానికి ప్రధాన కారణం. బ్యాక్టీరియా మూత్రనాళంలో వృద్ధి చెందడం వల్ల ఈ వాసన వస్తుంది. దీనితో పాటు మంట, నొప్పి, తరచుగా మూత్ర విసర్జన వంటి లక్షణాలు ఉండవచ్చు. నియంత్రించలేని మధుమేహం ఉన్నవారిలో, శరీరం కొవ్వును శక్తి కోసం విచ్ఛిన్నం చేసినప్పుడు కీటోన్లు ఏర్పడతాయి. ఈ కీటోన్లు మూత్రం ద్వారా విసర్జించబడతాయి. దీనివల్ల మూత్రం తీయని లేదా పండ్ల వాసన రావచ్చు.తీవ్రమైన కాలేయ వ్యాధులుకాఫీ అధికంగా తాగడం, వెల్లుల్లి, ఉల్లిపాయలు, కారంగా ఉండే ఆహారాలు, విటమిన్ సప్లిమెంట్లు (ముఖ్యంగా విటమిన్ బి), కొన్ని మందులు, యాంటీబయాటిక్స్ వంటి కొన్ని మందులు మూత్రం వాసనను మార్చగలవు. అరుదుగా, తీవ్రమైన కాలేయ వ్యాధులు మూత్రం నుంచి ముదురు వాసన వచ్చేలా చేస్తాయి. మూత్రపిండాల రాళ్లు మూత్ర ప్రవాహానికి ఆటంకం కలిగించి, ఇన్ఫెక్షన్లకు దారితీస్తే దుర్వాసన వస్తుంది. లైంగిక సంక్రమణ వ్యాధులు మూత్రనాళ ఇన్ఫెక్షన్లకు కారణమై దుర్వాసనను కలిగిస్తాయి.

# అండర్ ఆర్మ్స్ క్లీన్‌గా ఉండాలంటే ఇలా చేయండి..!

చంకలు పరిశుభ్రంగా, తాజాగా ఉండటం మన వ్యక్తిగత పరిశుభ్రతలో చాలా ముఖ్యం. ఇది కేవలం మంచి వాసన కోసమే కాదు, ఆరోగ్యానికీ అవసరం. అండర్ ఆర్మ్స్ క్లీన్‌గా, వాసన రాకుండా ఉండటానికి కొన్ని సులభమైన, ఆచరణీయమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.ప్రతిరోజూ స్నానం చేసేటప్పుడు, యాంటీబ్యాక్టీరియల్ సబ్బు లేదా బాడీ వాష్‌తో చంకలను బాగా శుభ్రం చేసుకోండి. వాసన రావడానికి కారణం బ్యాక్టీరియా వృద్ధి చెందడమే, కాబట్టి వాటిని తొలగించడం ముఖ్యం. బాగా రుద్ది కడగడం వల్ల పేరుకుపోయిన చెమట, మృతకణాలు, బ్యాక్టీరియా తొలగిపోతాయి. చంకలలో వెంట్రుకలు ఉండటం వల్ల చెమట, బ్యాక్టీరియా పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. రెగ్యులర్‌గా షేవింగ్ చేసుకోవడం లేదా హెయిర్ రిమూవల్ క్రీమ్ వాడటం వల్ల చంకలు పొడిగా, శుభ్రంగా ఉంటాయి. ఇది దుర్వాసనను తగ్గిస్తుంది. ' ఇది చెమటను తగ్గించడంలో సహాయపడుతుంది. మీ చర్మతత్వానికి సరిపడే మంచి యాంటీపెర్స్పిరెంట్‌ను ఎంచుకోండి. ఇది రాత్రిపూట లేదా స్నానం చేసిన వెంటనే పొడి చంకలపై రాస్తే మంచి ఫలితాలు ఉంటాయి.ఇది చెమట వాసనను అరికడుతుంది కానీ చెమటను తగ్గించదు. మీకు తక్కువ చెమట పడితే, మంచి సువాసన గల డియోడరెంట్ సరిపోతుంది.రోజుకు రెండుసార్లు, ఉదయం మరియు అవసరమైతే సాయంత్రం, డియోడరెంట్ లేదా యాంటీపెర్స్పిరెంట్ వాడండి. స్నానం చేసిన తర్వాత లేదా చంకలు తడిగా ఉన్నప్పుడు, వాటిని పూర్తిగా పొడిగా తుడవండి. తేమ బ్యాక్టీరియా వృద్ధికి అనుకూల వాతావరణం. కాటన్ టవల్‌తో మెల్లగా అద్దండి. కాటన్, నూలు వంటి సహజ వస్త్రాలు ధరించండి. ఇవి గాలిని బాగా ప్రసరింపజేసి, చెమటను పీల్చుకుంటాయి. సింథటిక్ దుస్తులు (నైలాన్, పాలిస్టర్) చెమటను పట్టేసి, వాసనను పెంచుతాయి. వదులుగా ఉండే దుస్తులు ధరించడం వల్ల కూడా గాలి తగిలి చంకలు పొడిగా ఉంటాయి.కొన్ని రకాల ఆహార పదార్థాలు, ముఖ్యంగా వెల్లుల్లి, ఉల్లిపాయలు, కారంగా ఉండే ఆహారాలు, మరియు అధికంగా కెఫిన్ ఉండే పానీయాలు శరీర దుర్వాసనను పెంచుతాయి. వీటిని తగ్గించడం వల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. తగినంత నీరు తాగడం వల్ల శరీరం డిటాక్స్ అయి, దుర్వాసన తగ్గుతుంది.సహజమైన మార్గాలను ఇష్టపడేవారు నిమ్మరసం లేదా పలుచటి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను దూదితో చంకలపై అద్దవచ్చు. ఇవి బ్యాక్టీరియాను చంపడంలో సహాయపడతాయి. అయితే, షేవింగ్ చేసుకున్న వెంటనే వీటిని వాడకూడదు, చికాకు కలగవచ్చు.ఈ చిట్కాలు పాటించడం ద్వారా మీరు రోజంతా తాజాగా, ఆత్మవిశ్వాసంతో ఉండగలరు! ఏమైనా తీవ్రమైన వాసన సమస్యలుంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# నేరేడు పండ్లు తింటే ఆరోగ్యం అద్భుతంగా ఉండు!

నేరేడు పండ్లు.. వర్షాకాలంలోనే దొరికే సీజనల్ పండ్లు. ఇక నేరేడు పండ్లు ఆరోగ్యానికి దివ్య ఔషధమని చాలామంది ఆయుర్వేద నిపుణులు చెబుతారు. ఎన్నో రోగాలకు సహజ నివారణగా పనిచేసే నేరేడు పండ్లలో బోలెడన్ని పోషకాలు సమృద్ధిగా ఉన్నాయని చెబుతారు. నేరేడు పండ్లలో విటమిన్ సి, విటమిన్ ఏ, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, క్యాల్షియం, మెగ్నీషియం, బీటా కెరోటిన్, పొటాషియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయని చెబుతారు. నేరేడుపండ్లతో డయాబెటిస్ కంట్రోల్ నేరేడు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. మరి అవి ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. నేరేడు పండ్లను తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. నేరేడు పండ్లలో ఉండే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ రక్తంలో గ్లూకోజ్ లెవెల్ ను నియంత్రించడానికి దోహదం చేస్తుంది. దీంతో షుగర్ వ్యాధిగ్రస్తులకు షుగర్ కంట్రోల్ అవుతుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. నేరేడు పండ్లతో కంటి ఆరోగ్యం, నరాల ఆరోగ్యం నేరేడు పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది కళ్ళల్లో రక్తప్రసరణను మెరుగుపరచడానికి, కంటి వాపును తగ్గించడానికి దోహదం చేస్తుంది. నేరేడు పండ్లలో ఒమేగా 6 ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. ఇవి మన మానసిక స్థితిని మెరుగుపరచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి దోహదం చేస్తాయి. ఇవి నరాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఉపయోగపడతాయి. గుండె ఆరోగ్యం, బరువుకు చెక్ నేరేడు పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి పరిష్కారం లభిస్తుంది. హైపర్ టెన్షన్, ఊబకాయం వంటి



సమస్యల నుంచి నేరేడు పండ్లు మనల్ని కాపాడతాయి. బరువు తగ్గడానికి నేరేడు పండ్లు దోహదం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయి. మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నేరేడుపండ్లు ఉపయోగపడుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి నేరేడు పండ్లు దోహదం చేస్తాయి.చర్మ ఆరోగ్యం, జుట్టు బలోపేతం, యవ్వనంగా ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి, రక్తహీనతను తగ్గించడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయి. ఎముకలు దృఢంగా ఉండడానికి, మన చర్మ ఆరోగ్యానికి, జుట్టు సంరక్షణకు నేరేడు పండ్లు ఎంతగానో దోహదం చేస్తాయి. చర్మంపైన ముడతలను తగ్గించి త్వరగా వృద్ధాప్యం రాకుండా చేస్తాయి. జుట్టు కుదుళ్లను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇలా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే నేరేడు పండ్లను తప్పనిసరిగా ప్రతి సీజన్లోనూ తింటే మంచిది. ఇవి కలిగించే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వీటిని సీజన్లో తింటే బరువు తగ్గడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తాయి.


# కాళ్ళలో నీరు.. నొక్కితే సొట్టలు పడితే ఆందోళనకరమా?



చాలామందికి కాళ్లలో నీరు వస్తుంటుంది. కాళ్లలో నీరు రావడంతో పాటు, నొక్కితే సొట్టలు పడడం, నొప్పిగా ఉండడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి. అసలు కాళ్లకు నీరు రావడానికి గల కారణాలు ఏమిటి? ఇది ఆందోళన పడాల్సిన అంశమా? ఎటువంటి కారణాలతో కాళ్లకు నీరు వస్తుంది? అనే వివరాలను ప్రస్తుతం తెలుసుకుందాం. కాళ్ళకు నీరు రావటానికి కారణాలు కాళ్లకు నీరు రావడానికి అనేక సాధారణ కారణాలు, అనేక అనారోగ్య కారణాలు ఉంటాయి. సాధారణంగా ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడం వలన, ఒకే స్థితిలో నిలబడడం వలన కాళ్లకు నీరు వస్తుంది. ఇక స్థూలకాయంతో బాధపడుతున్న వారికి కూడా కాళ్లకు నీరు వస్తుంది. మధుమేహంతో బాధపడే వారిలోనూ, కాళ్లల్లో రక్త ప్రసరణ సమస్యలు ఉన్న వారిలోనూ కాళ్లకు నీరు వస్తుంది. ఈ కారణాలతోనూ కాళ్ళకు నీరు ఇక శరీరంలో ద్రవాలు నిలుపుదల అయినప్పుడు కూడా కాళ్లకు నీరు వస్తుంది. అధికంగా ఉప్పు తీసుకునే వారిలోనూ, తక్కువ నీరు తాగే వారిలోనూ, హార్మోన్ల మార్పుల కారణంగానూ కాళ్లకు నీరు వస్తుంది. కొన్ని రకాల మందులు వాడినప్పుడు కూడా కాళ్లకు నీరు వచ్చే ప్రమాదం ఉంది. మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారికి కాళ్లకు నీరు వచ్చే ప్రమాదం ఉంది. గుండె వైఫల్యం కారణంగా కూడా కాళ్లకు నీరు వస్తుంది. ఈ వ్యాధులు ఉంటె కాళ్ళకు నీరు కాలేయ వ్యాధులతో బాధపడే వారిలో కాళ్లకు నీరు వచ్చే అవకాశం ఉంది. ఆర్థరైటిస్, అలర్జీలు వంటి సమస్యలతో బాధపడే వారిలోనూ కాళ్ళకు నీరు వస్తుంది. పోషకాహార లోపంతో బాధపడే వారిలోనూ కాళ్లకు నీరు వస్తుంది. గర్భం దాల్చిన సమయంలోను కాళ్లకు నీరు వచ్చే అవకాశం ఉంది. ఇక కొన్ని రకాల ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు కూడా కాళ్లకు నీరు వచ్చే ప్రమాదం ఉంది. సెల్యులైటిస్, లోతైన సిరల థ్రాంబోసిస్ వంటి సమస్యలతో బాధపడే వారిలోనూ కాళ్లకు నీరు వస్తుంది. అయితే కాళ్లకు నీరు వచ్చినప్పుడు సాధారణ చిట్కాలను కొన్నింటిని పాటించి ఉపశమనం పొందవచ్చు. కాళ్ళను ఎత్తుగా పెట్టి పనిచేసుకోవడం, రోజువారి వ్యాయామం చేయడం కాళ్లకు నీరు తగ్గిస్తుంది. ఉప్పు తక్కువ తీసుకోవడం, పుష్కలంగా నీరు తాగడం, బరువు తగ్గడం కూడా కాస్త ఫలితాన్ని ఇస్తుంది. ఇలా చెయ్యండి! వైద్య సలహా తీసుకోవటం అవసరం ధూమపానం మానేయడం, టైట్ గా ఉండే దుస్తులు ధరించడం మానుకోవడం కూడా కాళ్లకు నీరును తగ్గిస్తుంది. కాళ్లకు నీరు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య సలహా తీసుకోవడం మంచిది.

# ఈ ఆహారాలతో ఈజీగా బరువు తగ్గుతారు.. ట్రై చెయ్యండి!

చాలామంది బరువు తగ్గడానికి విపరీతంగా కృషి చేస్తూ ఉంటారు. డైట్ కంట్రోల్, వ్యాయామం వంటివి చేసి కాస్త బరువు తగ్గుతారు. ఇక బరువు తగ్గినట్టే తగ్గి బరువు పెరుగుతూ ఉంటారు. దీంతో బరువు విషయంలో తీవ్ర అసహనానికి గురవుతూ ఉంటారు. అయితే బరువు తగ్గాలని భావించేవారు ఆహారం విషయంలో ఎప్పటికీ కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే ఈజీగా బరువు తగ్గుతారు. తగ్గిన బరువును అదేవిధంగా మెయింటైన్ చేయడానికి కూడా వీలవుతుంది. ఈ ఆహారాలతో బరువు తగ్గుతారు ముఖ్యంగా ఆహారం విషయంలో ఏమి తినాలి.. ఏమి తినకూడదు అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. బరువు తగ్గాలని భావించేవారు ముఖ్యంగా ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకునేలా చూడాలి. ఆకుకూరలు, కొన్ని రకాల కూరగాయలు బరువు తగ్గడానికి బాగా దోహదం చేస్తాయి. పాలకూర, బచ్చలి కూర, చుక్క కూర వంటి ఆకుకూరలే కాకుండా, సొరకాయ, బీరకాయ, చిక్కుళ్ళు వంటి కూరగాయలు బరువు తగ్గడానికి ఉపయోగపడతాయి. బరువును కంట్రోల్ చేసే ఆహారాలు ఇవే ఆహారంలో ఓట్స్ ను భాగంగా చేసుకుంటే కూడా బరువు తగ్గుతారు. గుడ్లలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గుడ్లు మంచి ప్రోటీన్ ఆహారం. గుడ్లను మన ఆహారంలో భాగం చేసుకుంటే బరువు తగ్గొచ్చు. ఇవి మాత్రమే కాకుండా ప్రతిరోజు చియా సీడ్స్ నానబెట్టుకొని ఆ నీటిని తాగడం వల్ల కూడా బరువు తగ్గడానికి ఆస్కారం ఉంటుంది.




# ఈ నటుడు పాన్ ఇండియా గేమ్ ఛేంజర్?



భారతదేశంలో బాలీవుడ్ హిస్టారికల్ ఫేజ్ గురించి తెలిసిందే. ఖాన్‌ల త్రయం తర్వాత రేసులో ఎవరున్నారు? అంటే.. ప్రస్తుత సన్నివేశంలో అక్షయ్, అజయ్ దేవగన్, హృతిక్ లతో పాటు, రణబీర్ కపూర్ మాత్రమే పెద్ద హీరోల రేసులో ఉన్నాడు. రణ్‌వీర్, సిద్ధార్థ్ మల్హోత్రా, వరుణ్ ధావన్ లాంటి యువహీరోలు ఆశించిన స్థాయిలో విజయాల్ని తమ ఖాతాలో వేసుకోలేక సతమతమవుతున్నారు. అదే సమయంలో రణబీర్ కపూర్ 'యానిమల్' గ్రాండ్ సక్సెస్ తో రేసులోకి దూసుకొచ్చాడు. అతడు వరుసగా రామాయణం, యానిమల్ సీక్వెల్ చిత్రాలతో స్టార్ డమ్ పెంచుకునే ప్రయత్నంలో ఉన్నాడు. దీనికి తోడు యష్ రాజ్ ఫిలింస్ ధూమ్ 4లో రణబీర్ ని కీలక పాత్రకు ఎంపిక చేయడం అతడి ఇమేజ్ ని మరింత పెంచనుందని అంచనా వేస్తున్నారు. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో రణబీర్ లో కొత్త కోణం బయటపడుతుందని భావిస్తున్నారు. మొదటి భాగంలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రతో జాన్ అబ్రహాం హైలైట్ అయ్యాడు. ధూమ్ బంపర్ హిట్ అయింది. ఆ తర్వాత ధూమ్ 2లో ప్రతినాయక పాత్రలో హృతిక్ రోషన్ హృదయాలను కొల్లగొట్టాడు. అటుపైనా ధూమ్ 3లో అమీర్ ఖాన్ లాంటి దిగ్గజ నటుడు విలన్ గా తన అద్భుత నటనతో మురిపించాడు. ఇప్పుడు ఫ్రాంఛైజీలో ఈ నాలుగో సినిమాని 1000 కోట్ల క్లబ్ లో నిలబెట్టడం ద్వారా యష్ రాజ్ ఫిలింస్ తన హవా తగ్గలేదని నిరూపించాలని తపిస్తోందిట. వార్ 2 తర్వాత ధూమ్ ఫ్రాంఛైజీపైనే ఈ సంస్థ ఎక్కువగా ఫోకస్ చేస్తుంది. అయితే షారూఖ్ తో పఠాన్ 2, ఆలియాతో ఆల్ఫా వంటి చిత్రాల్ని కూడా ఈ బ్యానర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. అదే సమయంలో రణబీర్ తో సినిమాపైనా ఫోకస్ ఎక్కువగా పెడుతోంది ప్రతిష్ఠాత్మక ధూమ్ 4 కోసం ఆదిత్య చోప్రా- శ్రీధర్ రాఘవన్ పంతంతో ఉండటం రణబీర్ కి కలిసొచ్చే అంశం. ప్రముఖ బాలీవుడ్ విశ్లేషకుడి ప్రకారం.. ధూమ్ 4 విడుదలయ్యాక, రణబీర్ స్థాయి అమాంతం పెరుగుతుంది. అతడి స్టార్ డమ్ ఆకాశమే హద్దుగా విస్తరిస్తుందని అంచనా వెలువరించారు. హిందీ పరిశ్రమలో ఖాన్‌లను పూర్తిగా కపూర్ లు డామినేట్ చేసే శకాన్ని అతడు ఆవిష్కరిస్తాడని అంచనా వేస్తున్నారు.



# బాలీవుడ్ తారల కొత్త ట్రెండ్



ఫిల్మ్ ఇండస్ట్రీలో ఏదీ జరిగే వరకు నమ్మలేం. ఒకరితో మొదలుపెట్టిన ప్రాజెక్టు మరొకరి చేతిలోకి వెళ్లడం, అనౌన్స్ చేసిన సినిమా నుంచి నటీనటులు తప్పుకోవడం, కొన్నిసార్లైతే ఏకంగా ఆ ప్రాజెక్టు ఆగిపోవడం కూడా జరుగుతాయి. బాలీవుడ్ లో ఈ మధ్య ఇలాంటి వింత ధోరణి ఒకటి రెగ్యులర్ గా జరుగుతూ వస్తుంది. ఆల్రెడీ కమిట్ అయిన భారీ బడ్జెట్ సినిమాల నుంచి కొంత మంది బాలీవుడ్ నటీనటులు తప్పుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. అందులో కొందరు తప్పని పరిస్థితుల్లో తప్పుకుంటుంటే మరికొందరు అనవసర విషయాల వల్ల ఆ ప్రాజెక్టులను వదులు కుంటున్నారు. ఈ విషయం అటు ఫ్యాన్స్‌నీ, ఇటు దర్శకనిర్మాతలను తీవ్రంగా నిరాశ పరుస్తుంది. అలా భారీ ప్రాజెక్టుల్లో అవకాశాలను మిస్ చేసుకున్న సెలబ్రిటీలు బాలీవుడ్ లో చాలా మందే ఉన్నారు. వారిలో పరేల్ రావల్ ఒకరు. హేరా ఫేరి3 నుంచి అతను తప్పుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. హేరా ఫేరిలో ఐకానిక్ బాబూరావ్ ఆప్టే పాత్రలో నటించి అందరినీ మెప్పించిన ఆయన హేరా ఫేరి3 నుంచి తప్పుకోవడం ఇండస్ట్రీలో పెద్ద సంచలనమే సృష్టించింది. దీంతో పరేల్ రావల్ పై అక్షయ్ కుమార్ రూ.25 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కేసు కూడా పెట్టాడని బాలీవుడ్ లో వార్తలు వినిపిస్తున్నాయి.అందరూ ఎంతో ఎదురుచూస్తున్న బాలీవుడ్ ప్రిస్టీజియస్ ప్రాజెక్టు రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ సరసన సీతగా నటించడానికి మొదట్లో ఆలియా భట్ సైన్ చేసింది కానీ తర్వాత తన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్ వల్ల ఆ సినిమా నుంచి తప్పుకోవడంతో ఆ పాత్రను ఇప్పుడు సాయి పల్లవి చేస్తోంది. ఇక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ చేయబోయే స్పిరిట్ సినిమాలో దీపికా ప్లేస్ లో త్రిప్తి డిమ్రిని తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని డైరెక్టర్ సందీప్ ఓపెన్ గా చెప్పాడు. తనకు వెన్నుపోటు పొడిచి కథను లీక్ చేశారని ఫైర్ అవుతూ సందీప్ ఈ విషయమై ట్వీట్ కూడా చేశాడు. యష్ నటిస్తున్న టాక్సిక్ సినిమాలో కరీనా కపూర్ ఖాన్ కూడా నటించాల్సింది కానీ ఆమె షెడ్యూల్స్ కుదరకపోవడంతో టాక్సిక్ నుంచి ఆమె తప్పుకుంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ చేయాల్సిన రాక్షస్ సినిమా సెట్స్ పైకి వెళ్లడమే లేట్ అనుకునే టైమ్ లో ఆగిపోయింది. ఇద్దరికీ మధ్య క్రియేటివ్ డిఫరెన్స్ రావడంతో ఆ సినిమా ఆగిపోయిందని సమాచారం. ఇప్పుడదే ప్రాజెక్టు ను ప్రశాంత్ వర్మ ప్రభాస్ తో చేయడానికి చూస్తున్నాడని తెలుస్తోంది. అయితే బాలీవుడ్ లో గత కొన్నాళ్లుగా నడుస్తున్న ఈ ట్రెండ్ ఇప్పుడు ఫ్యాన్స్ ను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. మంచి మంచి ప్రాజెక్టుల్లో ఆఫర్లు రావడం, వారు ప్రాజెక్టులో చేరడం వల్ల సినిమాపై హైప్ పెరగడం, ఆ తర్వాత ఆ ప్రాజెక్టు నుంచి వారు తప్పుకోవడంతో ఫ్యాన్స్ నిరాశ పడుతున్నారు.

# రానా నాయుడు సీజన్2 ట్రైలర్..

దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. ఈ సిరీస్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువైందనే కామెంట్స్ వినిపించినా ఆడియన్స్ మాత్రం ఈ సిరీస్ ను విపరీతంగా ఆదరించారు. దీంతో రానా నాయుడు సిరీస్ కు సీక్వెల్ గా రానా నాయుడు సీజన్2 ను తెరకెక్కించి దాన్ని రిలీజ్ కు రెడీ చేశారు. రానా నాయుడు సీజన్2 మొదటి సీజన్ ను మరిపిస్తుందని, ఈసారి యాక్షన్, డ్రామా ఎక్కువగా ఉండనుందని ఇప్పటికే వెంకటేష్ వెల్లడించాడు. రానా నాయుడు సీజన్2 జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సీజన్ అందుబాటులోకి రానుండగా రీసెంట్ గా నెట్‌ఫ్లిక్స్ రానా నాయుడు సీజన్2 ట్రైలర్ ను రిలీజ్ చేసింది. మొదటి పార్ట్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువగా ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో రానా నాయుడు2 లో దాన్ని కాస్త తగ్గించినట్టు అనిపిస్తుంది. అంతేకాదు, తొలి సీజన్ కు మించిన వినోదం, థ్రిల్ కూడా ఈ సీజన్ లో ఉండనున్నాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. నాగ నాయుడిగా వెంకటేష్ తన కుటుంబం కోసం ఎంత వరకైనా వెళ్లే వాడిగా అద్భుతమైన నటనను కనబరిచాడు. కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా సంయుక్తంగా దర్శకత్వం వహించిన రానా నాయుడు సీజన్2 ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించాయి. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా ఈ సిరీస్ లో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ కు కొడుకుగా రానా కనిపించనున్నాడు. ట్రైలర్ చూస్తుంటే మొదటి సీజన్ లో చేసిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకుని ఈసారి టీమ్ కాస్త జాగ్రత్త పడినట్టు అనిపిస్తుంది.




# 'అఖండ 2' జార్జియా షెడ్యూల్ అప్‌డేట్



బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్నాడు. ఇందులో కొన్ని సినిమాలు థియేట్రికల్ రిలీజ్‌లో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా ఇతర బిజినెస్‌లు కలుపుకుని నిర్మాతలకు లాభాలు తెచ్చి పెట్టాయని, అంతే కాకుండా అభిమానులకు పూర్తి స్థాయి సంతృప్తిని అందించాయి అనడంలో సందేహం లేదు. అందుకే బాలకృష్ణ నుంచి సినిమా అనగానే అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను దసరా కానుకగా విడుదల చేయబోతున్నారు. ంశ్రీబనీ ఖీవజీట – ఈ నటుడు పాన్ ఇండియా గేమ్ ఛేంజర్? బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ఇప్పటి వరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక ఈ సినిమా సైతం మరో భారీ విజయాన్ని దక్కించుకోవడం ఖాయం అని, వీరి కాంబోకు డబుల్ హ్యాట్రిక్ దక్కడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. బాలకృష్ణ ఆ మధ్య ఏపీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా అఖండ 2 సినిమా ఆలస్యం అయింది. అంతే కాకుండా ఎమ్మెల్యేగా బిజీగా ఉండటం వల్ల బాలకృష్ణ షూటింగ్‌కు ఎక్కువ సమయం కేటాయించలేక పోయారు. అఖండ 2 సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం జార్జియా షెడ్యూల్ జరుగుతోంది. ఈనెల రెండో వారంలో అఖండ 2 సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ పూర్తి అవుతుంది. ఆ షెడ్యూల్‌తో సినిమా మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది. బ్యాలన్స్ వర్క్‌ను ఇదే నెల చివరి వారంలో ప్రారంభించి హైదరాబాద్‌తో పాటు ఏపీలో కొన్ని చోట్ల షూటింగ్ చేస్తారు. దాంతో సినిమా మొత్తం పూర్తి అవుతుంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం జులై చివరి వరకు లేదా ఆగస్టు మొదటి వారంలో అఖండ 2 షూటింగ్‌కి గుమ్మడి కాయ కొట్టే అవకాశాలు ఉన్నాయి. సినిమా విడుదలను సెప్టెంబర్‌లో ప్లాన్ చేశారు కనుక రిలీజ్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండక పోవచ్చు. అఖండ 2 సినిమా షూటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయబోతున్నారు. మేకర్స్ జాగ్రత్త పడ్డట్టే ఉన్నారు దసరా కానుకగా అఖండ 2 సినిమాను విడుదల చేయాలని బోయపాటి ప్రయత్నాలు చేస్తున్నాడు. చాలా నెలల క్రితమే సెప్టెంబర్ డేట్‌ను అఖండ 2 కి ఫిక్స్ చేశారు. కనుక మరే సినిమా పోటీ వచ్చినా అఖండ 2 రిలీజ్ అవుతుంది కనుక తగ్గాల్సిందే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే ఇటీవల పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాను సైతం సెప్టెంబర్‌లోనే విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**